

రిజిస్ట్రేషన్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి

- కలెక్టరేట్ ఎదుట సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం జూన్ ఒకటవ తేదీ నుండి పెంచిన భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలను తగ్గించాలని కోరుతూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ముందు ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం.రాజశేఖర్ అధ్యక్షత వహించిన ధర్నానుద్దేశించి గౌస్ దేశాయ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా సామాన్య మధ్యతరగతి ప్రజలపై భారం వేసిందని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలపై భారాలను వేయడమే పనిగా పెట్టుకున్నదని అన్నారు. ఇసుక ధరను పెంచిందని, చెత్త పన్నును తెచ్చిందని, ఇంటి పన్ను, కొళాయి పన్నులు పెంచారన్నారు. చలానాల పేరుతో వాహనాదారుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారన్నారు. నాలుగేళ్ల నుండి సర్దుబాటు పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచుతుందని, మళ్లీ ఇప్పుడు భూముల రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరగ్గొడుతుందన్నారు. పేద మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను దూరం చేస్తుందని అన్నారు. ఒక గజానికి గతంలో రిజిస్ట్రేషన్ చార్జీలు రూ.1500 ఉంటే ఇప్పుడు రూ.3500 లకు పెంచిందన్నారు. కొన్నిచోట్ల రూ.4,500 కు పెంచిందన్నారు. జిల్లాలో ప్రజలపై అదనంగా రూ. 50 కోట్లు భారం వేసిందన్నారను. ఇంత భారంగా ఉన్నప్పుడు ప్రజలు ఏరకంగా ఇంటి స్థలాన్ని కొనగలుగుతారని ప్రశ్నించారు. నవరత్నాల అమలు కోసం ప్రజలను ముక్కుపిండి వసూలు చేయడం జరుగుతున్నదన్నారు. సంక్షేమ పథకాల కోసం నిధులు కావాలంటే ప్రభుత్వానికి ఒక ప్రణాళిక ఉండాలని, కార్పొరేట్ కంపెనీలపైన అధిక పన్నులు వసూలు చేయాలన్నారు. ఇప్పటికే అనేకసార్లు విద్యుత్తు చార్జీలు పెంచిందని, ఇప్పుడు సర్దుబాటు పేరుతో దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేయని పద్ధతుల్లో యూనిట్‌కు 40 పైసలు పెంచి ప్రజల నడ్డి విరగ్గొడుతుందని విమర్శించారు. ప్రజలు వైసిపి ప్రభుత్వం తీసుకున్న ఇలాంటి నిర్ణయాలకు వ్యతిరేకంగా పోరాటంలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం భూముల రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిఎస్. రాధాకృష్ణ, న్యూసిటీ కార్యదర్శి టి.రాముడు మాట్లాడారు.. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రామాంజనేయులు, సిపిఎం నగర నాయకులు సాయిబాబా, సుధాకరప్ప, నర్సింలు, అబ్దుల్ దేశాయి, విజయ్, మహిమూద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్

సర్పంచే పారిశుధ్య కార్మికుడు

ప్రజాశక్తి తుగ్గలి

తుగ్గలి సర్పంచి రామాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధులను విడుదల చేయకపోవడంతో ఆయనే పారిశుధ్య కార్మికుడ య్యాడు. గ్రామంలో పారిశుధ్య కార్మికులు లేకపోవ డంతో తమ కుటుంబ సభ్యులతో కలిసి గ్రామంలోని వీధులలోని సిమెంటు రోడ్లు, కాలువల్లో పేరుకుపోయిన చెత్త చెదరాన్ని ఎద్దుల బండి ద్వారా బయట ప్రాంతానికి చేరవేస్తున్నారు. గ్రామపంచా యతీ సర్పంచులకు జీతాలు కూడా లేకపోవడంతో బయటి నుండి అప్పులు తీసుకుని వచ్చి వీధిలైట్లు వేసి, నీటి సమస్యను పరిష్కరిస్తున్నారు. గత మూడు రోజుల నుండి సర్పంచి రామాంజనేయులు తమ కుటుంబ సభ్యులతో ఎద్దుల బండి ద్వారా తానే స్వయంగా కాలువల్లో దిగి చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నారు. సర్పంచి రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల ను పూర్తిగా విస్మరించిందన్నారు. కనీసం సర్పం చులకు జీతాలు కూడా ఇవ్వకపోవడం మరి దారుణమని అన్నారు. గ్రామపంచాయతీకి నిధులు లేకపోవడంతో వీధిలైట్లు, తాగునీరు సమస్య తీర్చడానికి బయట నుండి తీసుకొని వచ్చి పనులు చేస్తున్నారన్నా మన్నారు. ఇప్పటికే రెండేళ్లు దాటినప్పిటికి నిధులు మాత్రం లేవన్నారు. ఇలాగే కొనసాగితే గ్రామ అభివృద్ధి కోసం ఆస్తులను అమ్మే పరిస్థితి వస్తుందని అసంతప్తి వ్యక్తం చేశారు.


కాలువలు శుభ్రం చేస్తున్న సర్పంచి


మురుగు, చెత్తును ఎత్తుతున్న సర్పంచి

తుగ్గలి సర్పంచిని సన్మానించిన జెసి ప్రభాకర్ రెడ్డి

రాష్ట్రంలో సర్పంచులకు గడ్డుకాలం..

తుగ్గలి సర్పంచి రామాంజనేయులును టిడిపి రాష్ట్ర నాయకులు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి మంగళవారం సన్మానించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీకి నిధులు ఇవ్వకపోవడంతో తుగ్గలి సర్పంచు రామాంజనేయులు వారి కుటుంబ సభ్యులు ఎద్దుల బండిమీద చెత్తచెదారాన్ని తీసుకోని పోయి బయట పారవేయడంతో చూసిహృదయం కలిచి వేసిందన్నారు. అందుకే తాడిపత్రి నుండి వచ్చి సర్పంచికి అభినందనలు తెలిపి వారి దంపతులకు వస్త్రాలను ఇచ్చామ న్నారు. ప్రస్తుత పరిస్థితులలో సర్పంచ్లు దీన పరిస్థితుల్లో ఉన్నారన్నారు. ప్రస్తుతం సర్పం చులకు ఈ పాలనలో గడ్డు పరిస్థితి ఏర్పడిం దన్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు పత్తికొండ ప్రమోద్ కుమార్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి భాస్కర్ పాల్గొన్నారు. అనంతరం జేసి ప్రభాకర్ రెడ్డి తుగ్గలి నాగేంద్ర ఇంటికి వెళ్లి తేనేటి విందును స్వీకరించారు.



మల్లెపూల రైతుకు కష్టాలే..

- ధర ఉంటే మిగులు
- మధ్య దళారులకే ఆదాయం



ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

'ఇది మల్లెల వేళయనీ, ఇది వెన్నెల మాసమనీ, తొందరపడి ఒక కోయిల ముందే కూసింది. చిందులు వేసింది' అంటూ ప్రకృతి ప్రేమికులైన గేయ రచయితలు ఇలాంటి పాటలు ఎన్నో సినిమాల కోసం, జాన పదాల కోసం రాశారు. అంటే మల్లె పూలకు అంత ప్రాధాన్యత ఉందని అర్థం. ఇది మల్లెల సీజన్ కావడం వల్ల ప్రజాశక్తి ప్రత్యేక కథనం.... కర్నూలు జిల్లాలో కల్లూరు మండలం పెద్దటేకూరు, చిన్నటేకూరు గ్రామాల్లో మల్లె తోటలు ఎక్కువగా సాగుచేస్తారు. పెద్దటేకూరు, చిన్న టేకూరు, దొడ్డిపాడు,గస్తిపాడు, దూపాడు, చిన్న కొట్టాల, పి.బొల్లవరంలలో దాదాపు 2వేల ఎకరాలలో రైతులు మల్లేసాగు చేస్తారు. కర్నూలు నగరంలో ఫుట్ పాత్ పై మల్లెలు పెట్టి అమ్ముకునే వ్యాపారస్తులు 50 మంది దాకా ఉంటారు. వీటికి తోడుగా జిల్లా పరిషత్, కొత్త బస్టాండ్, కల్లూరు చౌరస్తా, పూల బజార్, పాత బస్టాండ్ తదితరు ప్రాంతాల్లో పూలదండలు అల్లి అమ్ముకుంటారు. ఈ మల్లెపంట కేవలం వేసవిలో ఏప్రెల్, మే, జూన్ మూడు నెలలు మాత్రమే ఉంటుంది. మల్లెలో విరబూసి ధర ఉంటే ఎకరాకు రూ.లక్ష వరకు ఆదాయం వస్తుందని రైతులు చెబుతారు. ఒక్కో ఎకరాకు రూ.పదివేల వరకు పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది. మల్లెలు రెండు రకాలు గుండుమల్లె, సన్నమల్లే, కిలో రూ.100 నుండి రూ.150 ధర ఉంటే గిట్టుబాటు ఉంటుంది. పండగలు వివాహాల సందర్భంగా మల్లె పూలకు గిరాకీ ఉంటుంది. పంట తక్కువగా ఉంటే డిమాండ్ పెరిగి ధర పెరుగుతుంది. ఎంత ధర ఉన్నా వ్యాపారస్తులు రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ అమ్ముకొని లాభాలు గడిస్తుంటారు. మల్లెలు నిలువ ఉంచుకునేటివి కాదు. ఏ రోజుకు ఆ రోజు తెంచి అమ్ముకోవాల్సిందే. తెంచకపోతే చెట్లపైనే ఇచ్చుకొని మరుసటి రోజు పాడైపోతాయి. మంచి సువాసనలు గల మల్లెలు కట్టుకొని ఆడవారు తలలో పెట్టుకుని సింగారించుకుంటారు. మల్లెలు ఆకర్షణకు మారుపేరుగా నిలుస్తాయి. మల్లెలపై సినిమా గీతాలు కూడా ఉన్నాయి.

రోజు 500 కూలీ ఇస్తారు: షేక్షావలి వన్ టౌన్

కొత్త బస్టాండ్ వద్ద ఫుట్ పాత్ పై పూలను దండలుగా తయారుచేసి అమ్ముతుంటాం. అల్లిన పూలు మూర రూ.30 చొప్పున, మల్లె, గులాబీ దండలు రూ.80 నుంచి రూ.150వరకు సీజన్, గిరాగిని బట్టి అమ్ముతూ ఉంటాం.



చెట్లు ఎండిపోతున్నాయి: మల్లయ్య చిన్నటేకూరు



ఈ సంవత్సరం మల్లె చెట్లు ఎండిపోతున్నాయి. దీనితో రైతులు నష్టపోతున్నారని మల్లయ్య అన్నారు. నేను ముక్కాలుఎకరా(3/4)లో మల్లె మొక్కలు నాటుకున్న. ఒక మొక్క రూ.మూడు చొప్పున 100 మొక్కలు ఉన్న ఒక కట్ట శ్రీలంక నుండి వ్యాపారస్తులు తెచ్చి అమ్ముతుంటారు. ముక్కాలు ఎకరాలో మల్లె మొక్కలు నాటుకున్న. ఎకరాకు రూ.పదివేల మల్లె మొక్కలు ఏపుగా పెరిగి దండిగా మొగ్గలు రావాలంటే శారీరక శ్రమతో పాటు ఎరువులు వేసి ఎలాంటి జీడిపీడలు లేకుండా మందులు కూడా వాడాల్సి ఉంటుంది. వేసవిలో నాలుగు నెలలు పూల పంట వస్తుంది. మల్లెపూలు తెంచేందుకు ఒక్కో కూలికి రూ.250 ఇవ్వాల్సి వస్తుంది. మల్లెలకు డిమాండ్ ఉంటే మల్లె తోటల వద్దకే వ్యాపారస్తులు వచ్చి కొనుగోలు చేస్తారు. లేకుంటే కర్నూలులోని పూల వ్యాపారస్తుల వద్దకు తీసుకువెళ్లి పూలను వేస్తూ ఉంటాం. గుండు మల్లెలు, సన్న మల్లెలు కూడా రైతులు సాగుచేసి అమ్ముతారు.

పరిస్థితులను బట్టి అమ్ముకుంటాం: అస్లాం బాష దొడ్డిపాడు

చిన్నటేకూరు మల్లి అనే రైతు వద్ద ప్రతిరోజు 25 కేజీల దాకా మల్లెలు తెచ్చుకొని సుందరయ్య సర్కిల్లో అమ్ముతుంటాం. కేజీ రూ. 25 ఉండే మల్లెలు ఒక్కసారిగా రెండు రోజుల నుండి గుండుమల్లె రూ.200, సన్న మల్లెలు రూ.250 ధర పెరిగింది. గిరాకీ ఉంటే రోజు వేయి రూపాయలు మిగులుతాయి. లేదంటే రూ.500 కూలి పడుతుంది.

ఆన్‌లైన్‌లో నమోదు తప్పనిసరి : కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉపాధి హామీ పనుల శాతాన్ని పెంచే దిశగా పూర్తి స్థాయిలో కృషి చేయాలని, పనుల పురోగతిని ఆన్‌లైన్‌లో తప్పక నమోదు చేయాలని ఎపిడిలను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో డ్వామా, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారు లతో పనుల పురోగతిపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో 60 శాతం నమోదు చేసిన కల్లూరు, దేవనకొండ, చిప్పగిరి, కర్నూలు, కోడుమూరు మండలాల్లో ఆలసత్వం వహించకుండా పురోగతి సాధించాల న్నారు. యావరేజ్ వేజ్ రేట్ కు సంబంధించి అస్పరి మండలం తక్కువ శాతం పురోగతి సాధించారని ఇంకా మెరుగైన వేజ్ రేట్ వచ్చేలా కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులకు వచ్చే వారికి సరైన సమయంలో చెల్లింపులు చేయాలన్నారు. ఎన్ఎంఎంఎస్ యాప్‌లో హాజరు శాతం కల్లూరు, వెల్దుర్తి, హోళగుంద మండలాలు తక్కువ శాతం నమోదు చేశారన్నారు. అలా కాకుండా పూర్తి స్థాయిలో హాజరు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎపిడిలు వివరణ ఇస్తూ పలు గ్రామాల్లో సాంకేతిక సమస్యల వల్ల హాజరు శాతం తక్కువగా నమోదు అవుతుందన్నారు. నెట్ వర్క్ కారణాలు చెప్పకుండా హాజరు శాతం నమోదు చేయాలని ఎపిడిలను కలెక్టర్ ఆదేశించారు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పెండింగ్ ఉన్న పనులను పంచాయతీ రాజ్ ఇంజనీర్ల సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. అందులో తక్కువ శాతం పెద్దకడుబూరు, ఓర్వకల్లు మండలాలే ఉన్నాయన్నారు. సదరు పనులకు సంబంధించి ఎటువంటి పురోగతి లేదన్నారు. పంచాయతీ రాజ్ ఇంజనీర్లను కలెక్టర్ ప్రశ్నించగా వాటిలో 133 పను లు పూర్తి చేశామన్నారు. ఆన్‌లైన్‌లో అవి నమోదు కాలేదని మీరు చేసిన పనులు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయడం వల్ల పనులు చేసినట్టుగా ఉన్నతాధికారు లకు తెలుస్తుందన్నారు. అదే విధంగా చేసిన పనుల ను తప్పనిసరిగా ఆన్లైన్ నందు ఇంజనీరింగ్ సిబ్బంది అందరూ నమోదు చేసేలా ఒక సర్క్యులర్ సిద్ధం చేయాలని పంచాయతీ రాజ్ ఎస్ఇని కలెక్టర్ ఆదేశించారు. ఆధార్ ఆథెంటికేషన్‌కు సంబంధించి పెండింగ్ ఉన్న వాటిని మీసేవలో లేదా పోస్టాఫీస్‌లో చేయించాలని ఎపిడిలకు కలెక్టర్ సూచించారు. హార్టికల్చర్ ప్లాంటేషన్‌కు సంబంధించిన భూములను గుర్తించి అందుకు తగిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని డ్వామా పిడిని కలెక్టర్ ఆదేశించారు. మినీ గోకులం ప నులను సంబంధించి పెండింగ్ ఉన్న చెల్లి ంపులు పూర్తిచేయాలన్నారు. చెత్త సంపద తయా రీ కేంద్రాలకు సంబంధించి నిర్మాణాలను పూర్తి చేసేలా చూడాలన్నారు. ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.




ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవి

రైతుకుటుంబాలకు రూ. 28 లక్షల చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-పత్తికొండ : పత్తికొండ నియోజకవర్గం పరిధిలో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన నలుగురు రైతు కుటుంబాలకు రూ.28 లక్షల చెక్కులను ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అందజేశారు. పత్తికొండ మండలం దేవనకొండ శేషిరెడ్డి, తుగ్గలి మండలం బొందిమడుగుల వడ్డే ఆంజనేయులు, వెల్దుర్తి మండలం చెరుకులపాడు నేసే బాలస్వామి, క్రిష్ణగిరి పురుషోత్తం రెడ్డి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.7 లక్షల వైఎస్ఆర్ భరోసా చెక్కులను ఎమ్మెల్యే వ్యవసాయ అధికారులతో కలిసి అందజేశారు. రైతులకు చిన్న కష్టం వచ్చినా ప్రభుత్వం కచ్చితంగా స్పందించి వెంటనే ఆదుకుంటుందన్నారు. క్షణికావేశానికి లోనై కుటుంబాలను దూరం చేసుకోవద్దని ఎమ్మెల్యే సూచించారు. ఎంపిపి నారాయణదాసు, మండల కన్వీనర్ కారం నాగరాజు, అగ్రికల్చర్ అధికారి కృష్ణమోహన్, వ్యవసాయ విస్తరణాధికారి, రియాజ్ బాష , వైసిపి నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయంతో పనులకు ఆటంకం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు ఎస్‌ఎపి క్యాంపు పోస్ట్ ఆఫీస్‌లో విద్యుత్ అంతరాయంతో పనులకు ఆటంకం కలుగుతుందని పోస్ట్ మాస్టర్ సత్యనారాయణ తెలిపారు. వేసవిలో తరచూ విద్యుత్తు నిలిచిపోవడమే కాకుండా ప్రతి శనివారం మధ్యాహ్నం వరకు కరెంటు నిలిపేస్తారన్నారు. కార్యాలయంలో చీకటి అలుముకుంటుందని, అంతేకాక విద్యుత్తు లేని కారణం చేత కంప్యూటర్లు పనిచేయవని, ప్రజలకు మంచి సేవలు అందించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. జిల్లా ప్రధాన కార్యాలయానికి బ్రాంచి సమస్యలను సూపరిండెంట్ దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదన్నారు. ప్రధానంగా విద్యుత్తు అంతరాయం ఏర్పడినప్పుడు పని సాఫీగా జరిగేందుకు ఇన్వర్టరుకు సంబంధించి బ్యాటరీ ఫెయిల్ అయిందని టెక్నీషియన్ తెలిపారు. ఆ విషయం హెడ్ ఆఫీస్ వారికి బ్యాటరీ కావాలని రాతపూర్వకంగా తెలియజేసి ఏడాది అవుతుందన్నారు. అనేక పర్యాయాలు ప్రధాన కార్యాలయానికి పంపిన ఏమాత్రం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వెంటనే సూపరింటెండెంటు చొరవ తీసుకొని ఇన్వర్టకు కావల్సిన బ్యాటరీ ఏర్పాటు చేయాలని కోరారు.


విద్యుత్ అంతరాయంతో నిలిచిపోయిన పనులు

గూడూరు తాగునీటి సమస్యను పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి-గూడూరు

గూడూరు పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి.నారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం గూడూరు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గూడూరు పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. 15 రోజులు గడిచినా తాగిడానికి నీళ్లు రావడం లేదని నీళ్లు రాకపోవడంతో పట్టణ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేరుకు మాత్రమే మున్సిపాలిటీ అయిన గూడూరు పట్టణ ప్రజలకు తాగు నీరు అందించలేని పరిస్థితిలో అధికారులు ఉన్నారని అన్నారు. గూడూరు నాలుగవ వాటర్ ట్యాంక్ పనులు నత్తనడకన సాగుతున్నాయని, వాటి పనులు వెంటనే పూర్తి చేయించాలన్నారు. మున్సిపల్ అధికారులు స్పందిత అధికారులతో మాట్లాడి పట్టణ ప్రజల దాహం తీర్చాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. గూడూరు నుండి కోడుమూరు వరకు రోడ్డు వేయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జె. మోహన్ ,స్థానిక నాయకులు ఉన్నారు.



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : హాఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

సంక్షేమ పథకాల రారాజు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ. హాఫీజ్ ఖాన్ అన్నారు. మంగళవారం ఆయన కర్నూలు నగరంలోని మూడవ వార్డులో కార్పొరేటర్ షహనాజ్ పర్వీన్, వైసిపి ఇన్చార్జి ఖాదర్‌బాష తో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని స్థానిక వార్డు ప్రజలు కార్యకర్తలు ఘనంగా స్వాగతించారు. ఎమ్మెల్యే ప్రతి గడపలో లబ్ధిదారులను పలకరిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అమలు చేస్తున్నారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. జగనన్నని ఆశీర్వదించాలని కోరారు. వైసిపి వార్డ్ ముఖ్య నాయకులు, కన్వీనర్లు ఖుద్దుస్, చంద్ బాషా, ముజహీద్, మున్నా, గౌసియా, హకీమ్, అక్బర్, మక్బూల్, రాజు, ఫారజానా, కరీముల్లా, నజీర్ అహ్మద్, సాహెబ్, ఎలక్ట్రికల్ ఎఇలు మదన్ మోహన్, ఆర్‌పిలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



కృష్ణదొడ్డిలో యువకుడి హత్య

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ మండలం కృష్ణదొడ్డి గ్రామానికి చెందిన బోయ వెంకట్ (21) కృష్ణదొడ్డి కొండల్లో గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేశారు. మంగళవారం ఈ సంఘటన వెలుగు చూడటంతో గ్రామంలో విచారకరంగా మారింది. వివరాల్లోకి వెళితే బోయ వెంకటేష్, లక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కాగా పెద్ద కొడుకుకు, కుమార్తెకు వివాహాలు అయ్యాయి. చిన్న కుమారుడు వెంకట్ తిరుపతిలో డిగ్రీ పూర్తి చేసి నాలుగురోజుల క్రితం స్వగ్రామానికి వచ్చాడు. సోమవారం సాయంత్రం నుండి ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతూ పలువురిని ఆరా తీశారు. కొండల్లో వెతుకుతుండగా శవమై కనిపించడంతో శోకసంద్రంలో మునిగారు. ఇది తెలిసి ఎస్ఐ పీరయ్య సిబ్బందితో వెళ్లి అనుమానాస్పద కేసు నమోదు చేసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కొట్టి, ఊపిరి ఆడకుండా గొంతు నులిమి, ఆపై యాసిడ్ పోసి చంపినట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం కోడుమూరు ఆసత్రికి తరలించి మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు. త్వరలో పూర్తి వివరాలు వెల్లడి చేస్తామని మీడియాలో పోలీసులు పేర్కొన్నారు.



వెల్దుర్తి ఎంపిడిఒగా శివమల్లేశ్వరప్ప


ప్రజాశక్తి -వెల్దుర్తి

వెల్దుర్తి మండలం నూతన ఎంపిడిఒగా శివ మల్లేశ్వరప్ప బాధ్యతలు స్వీకరించారు. గడివేములలో ఇంఛార్జి ఎంపిడిఒగా వున్న శివ మల్లేశ్వరప్ప పదోన్నతిపై రెగ్యులర్ ఎంపిడిఒగా వెల్దుర్తికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న శ్రీనివాసులు గడివేముల ఎంపిడిఒగా బదిలీ అయ్యారు.



డయల్ యువర్ ఎస్‌ఇకి 22 ఫిర్యాదులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలతో పాటు సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా డయల్ యువర్ ఎస్ఇ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్ఇ ఎం. ఉమాపతి తెలిపారు. మంగళవారం ఎపి ఎస్‌పిడిసిఎల్ విద్యుత్ భవన్‌లో ఎస్ఇ చాంబర్లో నిర్వహించినఈ కార్యక్రమానికి బిల్లింగ్‌కు సంబంధించి 3, లైన్‌కు సంబంధించి రెండు, స్తంభాలకు సంబంధించి నాలుగు, లోవోల్టేజీకి సంబంధించి 3, తరచూ విద్యుత్ అంతరాయం గురించి నాలుగు, వ్యవసాయవిద్యుత్ కనెక్షన్లకు సంబంధించి రెండు , ఇతర సమస్యలకు సంబంధించిన నాలుగు ఫోన్ ద్వారా సమస్యలు వినియోగదారులు తెలిపారన్నారు.



అంతర్జాతీయ కిక్ బాక్సింగ్‌కు రవీంద్ర విద్యార్థిని

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రవీంద్ర బాలికల పాఠశాలలో చదువుతున్న జె.కీర్తన చెన్నయ్‌లోని తౌజల్ లైట్స్ క్లబ్‌లో జరిగిన అండర్ 17 బాలికల 42 కేజీల విభాగంలో నేషనల్ కిక్‌బాక్సింగ్ పోటీలలో విజయం సాధించి ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైంది. ఆగస్టు చివరి వారంలో జరగబోయే ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీలు మలేషియా దేశంలో జరగ బోతున్నాయి.ఈ సందర్భంగా ఈ కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని రవీంద్ర విద్యాసంస్థల డైరెక్టర్ జి.పుల్లయ్య ,రవీంద్ర విద్యా సంస్థల అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ జి.మమత మోహన్, వైస్ చైర్మన్ జి.వంశీధర్ అభినందించారు. కిక్ బాక్సింగ్ పోటీలలో అంతర్జాతీయ స్థాయిలో ఆడ బోతున్న కీర్తనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆ అమ్మాయికి తర్ఫీదు ఇచ్చిన బాక్సింగ్ మాస్టర్ సూరిబాబును, కోచ్ సాయిశ్రీని వారు అభినందించారు. అలాగే ఈ అమ్మాయి పై ఇంత శ్రద్ధ చూపిస్తున్న వాళ్ళ తల్లికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.





టిడిపితో భవిష్యత్తుకు గ్యారెంటీ : టిజిభరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

తెలుగుదేశం పార్టీతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి టిజి భరత్ అన్నారు. నగరంలోని 3వ వార్డులో ఆయన మంగళవారం పర్యటించి ఇంటింటికీ తిరిగి ప్రజలను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ మొదటి విడత మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. టిజి. భరత్ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. అర్హులైనప్పటికీ పించన్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒంటరి మహిళగా ఉన్నప్పటికీ పెన్షన్ లేకపోవడం దారుణమన్నారు. ఇంటింటికి వెళ్లినప్పుడు టిజి. భరత్ తో ప్రజలు సమస్యలు చెప్పుకున్నారు. పింఛన్లు లేవని, పన్నులు పెరిగిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, స్థానికంగా పరిశ్రమలు తీసుకురావాలని భరత్ ను కోరారు. తాను గెలిచిన వెంటనే ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని భరత్ హామీ ఇచ్చారు. స్థానికంగా పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని భరోసా ఇచ్చారు. టిడిపితోనే ప్రజలకు భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి నాగ వీరాంజనేయులు, నేతలు రమేష్, గోపి, అచ్చి, నాగరాజు, చంద్రకాంత్, అక్బర్, శేషగిరి శెట్టి, శ్రీధర్, రవి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.



వినతి పత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

రిజిస్ట్రేషన్ చార్జీలను తగ్గించాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆస్పరి

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలను తగ్గించాలని సీపీఎం జిల్లా కార్య వర్గ సభ్యులు హనుమంతు డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆస్పరి సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సంధర్భంగా రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచి ప్రజలపై బారం మోపడమే కాకుండా నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధర లతో మోయలేని భారం మోస్తున్నరన్నారు. రాష్ట్ర ప్రభు త్వం వెంటనే పునరాలోచన చేసి,పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలను వెంటనే తగ్గించాలన్నారు. కార్యాలయానికి వచ్చే రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రంగస్వామి, రామాంజినే యులు, చిన్న ఈరన్న,బాలు, మరియప్ప,నారాయణ, బీమన్న రైతులు పాల్గొన్నారు.

లేఅవుట్ అక్రమ మార్పిడిని రద్దు చేయాలి

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని రెవెన్యూ కాలనీ లే అవుట్ అక్రమ మార్పిడిని రద్దు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎ నూర్ అహ్మద్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1987లో ఆదోని మండిగిరి పంచాయతీ ఆదోని ఆర్ట్స్ కళాశాల వెనుక రెవెన్యూ శాఖ స్థలంలో లేఅవుట్ వేసి రెవెన్యూ ఉద్యోగులకు మార్కెట్ ధరకు ఐదున్నర సెంట్ల చొప్పున ప్లాట్లు కేటాయించారన్నారు. 2019లో సదరు లేఅవుట్‌ను నిబంధనలకు విరుద్ధముగా మార్చివేసి అన్యాయం చేశారన్నారు. విచారణ చేపట్టి సదరు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ కొత్త లేఅవుట్‌ను రద్దు చేసి పాత లేఅవుట్‌ను గుర్తించి సూచించిన రోడ్లు, పార్కునూ స్వాధీనం చేసుకుని అభివృద్ధి చేయాలన్నారు. లేనిపక్షంలో సదరు అక్రమ లేఅవుట్‌పై స్టే తెచ్చి లోకాయుక్తలో కేసు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ వసీమ్ సాహెబ్, నరేంద్ర యాదవ్, జావేద్, గౌస్ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల వేగవంతానికి చర్యలు

ప్రజాశక్తి - గోనెగండ్ల



మాట్లాడుతున్న అధికారులు

జగనన్న కాలనీలలో మంజూరైన స్థలాల్లో ఇంకా నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారులందరు వెంటనే గృహ నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలను వేగవంతం చేయాలని మండల తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో నగేష్, ఏవో బాబు భాస్కర్, హౌసింగ్ ఏఈ లక్ష్మన్న అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో మండలంలోని వివిధ గ్రామాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులతో వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకా ఇంతవరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారులను గుర్తించి వారితో మాట్లాడి వెంటనే నిర్మాణాలు చేపట్టేలాచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తాటికొండ వెంకటేష్, సోమేష్, బి వెంకటేష్, వెంకట నరసమ్మ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు షాషావలి, చంద్రన్న, స్వరూప రాణి పాల్గొన్నారు.

పాత నీళ్ల ట్యాంకు వద్దనే హాజరు వేయాలి

ప్రజాశక్తి - ఆదోని



వినతి పత్రం ఇస్తున్న నాయకులు

మున్సి పల్ ఇంజనీరింగ్ వర్కర్స్, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు పాత నీళ్ల ట్యాంకు దగ్గరే అటెండెన్స్ వేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, సహాయ కార్యదర్శి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ ఎంఈ నాగభూషణం రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుంచి మున్సిపాలిటీ పక్కన ఉన్నపంప్ హౌస్ దగ్గర ఉద్యోగ, కార్మికుల అటెండెన్స్ వేసేవార న్నారు. ఇప్పుడు అందరూ ఎల్ఐజి ట్యాంకు దగ్గరికి రావాలని అధికారులు ఆదేశించడంతో అమరావతి నగర్, కల్లబావి, వైయస్సార్ నగర్, టీజీఎల్ కాలనీ, ఎస్కేడి కాలనీ తదితర ప్రాంతాల్లో పని చేసే కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే పాత మస్టర్ అటెండెన్స్ విధానాన్ని మున్సిపల్ కార్యాలయం పక్కన నీళ్ల ట్యాంకు దగ్గరే కొనసాగించాలని కోరారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు రెగ్యులర్ చేయాలని, కనీస నెలకు వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



విజేతకు నగదు అందజేసిన నాయకులు

క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం

ప్రజాశక్తి - ఆదోని

క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా రన్నింగ్ రేస్ పోటీలు నిర్వహిం చామని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు శ్రీనివాసులు, వెంకటేశు తెలిపారు. ఏరువాక పౌర్ణమి పండుగ పురస్కరించుకొని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదోని పట్టణ శివారులోని పర్వతాపురం 37వ వార్డ్ లో మంగళవారం యువకులకు రన్నింగ్ రేస్ పోటీలు నిర్వహించా మన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు ప్రతి ఏడాది తమ కాలనీలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా పరుగు పోటీలు నిర్వహించడం జరిగిందని, గెలిచిన యువకు డు రఫీకి నగదును అందజేసి సత్కరించామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులకు కొదవ లేదన్నారు. ప్రోత్సహించే దిశగా మండల స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆర్‌డిటికి విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి - మంత్రాలయం



ఆర్‌డిటి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అర్హత పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ పి. అశ్వినిని ఆ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు హంపయ్య, ఉపాధ్యాయులు రామన్నలు అభినందించారు. మే నెల 29వ తేదీన ఆదోనిలో జరిగిన ఆర్డిటి ఎంపిక పరీక్షలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పి. అశ్విని ఎంపిక అయ్యారు. గత మూడు సంవత్సరాలు వరుసగా తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఎంపిక కావడం సంతోషంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంపయ్య హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మంచి శిక్షణ ఇచ్చి కృషిచేసిన ఉపాధ్యాయులను, విద్యార్థిని అశ్వినిని ప్రధానోపా ధ్యాయులు అభినందించారు. పేద విద్యార్థులను చేరదీసి చదివించడం లోనూ, అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్‌డిటి సేవలను ప్రధానోపాధ్యాయులు కొనియాడారు.

మున్సిపాలిటీ స్థలాలు అన్యాక్రాంతం కానివ్వం : కమిషనర్

ప్రజాశక్తి - ఆదోని



మున్సిపాలిటీ స్థలాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి

ఆదోని పట్టణంలో మున్సిపాలిటీ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆదోని పట్టణంలోని డిఎస్పి బంగ్లా సమీపంలో ఉన్న మున్సిపాలిటీ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. ఆదోని పట్టణంలో మున్సిపాలిటీ స్థలాల్లో ముళ్ళ కంపలు, పొదలు తొలగించి చదును పనులు చేయిస్తున్నామన్నారు. ఎస్ కె డి కాలనీ, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, హౌసింగ్ బోర్డ్ కాలనీ, రంజాల రోడ్డు, శుక్రవారం పేట, హనుమాన్ నగర్, టిజి ఎల్ కాలనీ ,శంకర్ నగర్, అమరావతి నగర్,లేబర్ కాలనీ ప్రాంతాలలో 40 చోట్ల మున్సిపాలిటీ స్థలాలు సుమారుగా 15 ఎకరాల విస్తీర్ణం వరకు భూమి ఉన్నట్లు గుర్తిం చామన్నారు. ఆ స్థలాలను వృధాగా ఉంచకుండా, మొక్కలు పెంచి, పచ్చదనం పెంపొందించే దిశగా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. స్థలాల్లో బోర్డులు ఉంచి బౌండరీలు వేయించి, కంచే ఏర్పాటు చేస్తున్నా మన్నారు. స్థలాల వివరాలను విస్తీర్ణమును రికార్డుల్లో పొందుపరిచి ఆన్లైన్లో నమోదు చేస్తున్నామన్నారు. మున్సిపాలిటీ స్థలం సెంటు కూడా అన్యాక్రాంతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ వివరించారు.

మంత్రి గుమ్మనూరు జయరాంకే మద్దతు

ప్రజాశక్తి - దేవనకొండ

రాష్ట్ర ఉపాధి, కార్మిక శాఖ మంత్రి ఆలూరు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకే మా మద్దతు ఉంటుందని మండల ఎంపీపీ లక్ష్మీదేవి భర్త వైసీపీ నాయకుడు లుమంబా అన్నారు. మంగళవారం ఆయన ఎంపీపీ కార్యాల యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం నుండి తెర్నేకల్ గ్రామం నుండి వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర రెడ్డి, సీనియర్ నాయకుడు మధుసూదన్ రెడ్డి, ఆలూరు మాజీ ఎమ్మెల్యే నీరజ రెడ్డి కుమార్తె హిమవర్ష రెడ్డి, ఆలూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పార్టీ అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేస్తామని చెబుతున్నప్పటికీ మా మద్దతు గుమ్మనూరు జయరాంకే ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆలూరు నియోజకవర్గంలో ఫ్యాక్షన్ రాజకీయాలకు దూరంగా ఉంటూ పార్టీలకతీతంగా నియోజకవర్గానికి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న గుమ్మ నూరు జయరాంకి మద్దతు తెలుపుతామని వెల్లడించారు. ఈ సమావేశం లో వైసిపి మండల నాయకుడు వెలమకూర్ రామచంద్ర పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ భర్త లుమంబా

రోడ్డు నిర్మాణంలో నాణ్యత తప్పనిసరి

ప్రజాశక్తి - ఆదోని



రోడ్డు మెజర్మెంట్ తీసుకుంటున్న దృశ్యం

రోడ్డు, డ్రైనేజీ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి అని మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ వెంకట చలపతి రెడ్డి తెలిపారు. మంగళవారం ఆదోని పట్టణంలోని గౌరీ గోపాల్ కాలనీలో రూ. 50 లక్షలతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించారు. జరుగుతున్న పనులకు మెజర్మెంట్ తీసుకున్నారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడారు మున్సిపాలిటీ పరిధిలో జనరల్, 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీ, బీటీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. జరిగిన పనుల వివరాలను ఎప్పటికప్పుడు మెజర్మెంట్ తీసుకుంటూ, రికార్డు చేస్తున్నామన్నారు. రికార్డ్ అనంతరం వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తున్నామన్నారు. కార్యాక్రమంలో ఎఇ కృపాకర్ ఉన్నారు.

ఆలూరు ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధం

ప్రజాశక్తి- దేవనకొండ



వైసీపీ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్ధమని మండల సీనియర్ వైసీపీ నాయకులు తెర్నేకల్ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశా మన్నారు. 2014, 2019 ఎన్నికల్లో వైసీపీ విజయానికి పత్తికొండ, ఆలూరు నియోజకవర్గం నుండి విశేషంగా కృషి చేశామన్నారు. పార్టీ గెలుపు కోసం, అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేశామని తెలిపారు. అవకాశం ఇస్తే పోటీ చేస్తామని తెలిపారు. కర్నూలు పట్టణంలో పార్టీ అభి వృద్ధి కోసం రాష్ట్ర ప్రధా న కార్యదర్శి సురేందర్ రెడ్డి విశేషంగా కృషి చేసినట్టు తెలిపారు. పార్టీని నమ్ముకుని పార్టీ అభివృద్ధికి పార్టీలకతీతంగా నీతి నిజాయి తీతో కృషి చేసిన వ్యక్తులకు తగు ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

దాడికి పాల్పడ్డవారిపై అట్రాసిటి కేసు పెట్టాలి

- దళిత సంఘాల నేతలు

ప్రజాశక్తి - మంత్రాలయం



పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న నాయకులు

దళితులపై దాడికి పాల్పడ్డ వారిపై ఎస్‌సిఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్ జయరాజు, దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో జరిగిన ఏరువాక పండుగ సందర్భంగా దళితులపై జరిగిన దాడి ఘటపై కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్ జయరాజు, జైభీమ్ యంఆర్పియస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జి హనుమన్న, నియోజకవర్గ అధ్యక్షులు సన్నక్కి, కర్రెన్నలతో పాటు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మహిళా అధ్యక్షురాలు కదిరికోట బతుకమ్మ, నియోజకవర్గ ఇంచార్జీ దేవపుత్ర సంఘాల నాయకులతో కలిసి మంగళవారం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగ సందర్భంగా నిర్వహించిన పరుగు పందెంలో దళితులు పాల్గొనకుండా కుల వివక్ష చూపుతూ అడ్డుకోవడం దారుణం అన్నారు. గ్రామాల్లో ఇప్పటికీ కుల వివక్షత కొనసాగుతోందని చెప్పడానికి ఇలాంటి సంఘటనలే నిదర్శనం అన్నారు. దాడికి పాల్పడిన బోయ గాలెప్ప, బోయ తిమ్మప్ప, బాలచంద్ర, బొజ్జప్ప, వీరేష్‌లపై ఎస్ఎస్‌టి అట్రాసిటి కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎస్సై కిరణ్ బాబును కలిసి ఫిర్యాదు చేశారు. అంతకుముందు ఇరు వర్గాల వారు మాధవరం పోలిస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఇరు వర్గాలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ కిరణ్ బాబు తెలిపారు.

కర్ణాటక మద్యం పట్టివేత

ప్రజాశక్తి - కౌతాళం



మద్యం బాటిళ్లను స్వాధీనం చేసున్న పోలీసులు

కర్ణాటక నుండి అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం పట్టుకు న్నట్లు ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాబడిన సమాచారం మేరకు కొసిగి సీఐ ఎరిసా వలి ఉత్తర్వుల మేరకు, కోసిగి మండలము, కడిదొడ్డి గ్రామానికి చెందిన గోతుల దొడ్డి బొజ్జయ్య అనే వ్యక్తి అక్రమంగా కర్ణాటక మద్యంను కర్నాటక రాష్ట్రం మాన్వి నుండి కోసిగి, కౌతాళం మండలాల గ్రామాలకు మద్యం తరలిస్తు ఉండగా 90 ఎంఎల్ పరిమాణం గల 10 బాక్స్ లు (మొత్తం 960 ఒరిజినల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ కర్ణాటక టెట్రా ప్యాకెట్లు) స్వాధీనం చేసుకొన్నారు. మద్యం తరలించడానికి ఉపయోగించిన మోటార్ సైకిల్‌లను సీజ్ చేసి, ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు కౌతళం ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. మద్యంను పట్టుకున్న కౌతలం ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి, సిబ్బంది హుస్సేని, వీరేష్, మధు, రామచంద్ర, మోహన్‌లను ఎమ్మిగ నూరు డిఎస్పి సీతారామయ్య అభినందించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే జైలు శిక్ష తప్పదని ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి హెచ్చరించారు.

పాము కాటుకు వృషభాలు మృతి

- రైతుకు రూ.1.30 లక్షలు నష్టం

ప్రజాశక్తి - చిప్పగిరి



పాముకాటుతో మృతి చెందిన వృషభలు

పాము కాటుతో రెండు వృషభాలు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు.. దౌల్తాపురం గ్రామంలో మేకల కోదండ అనే రైతు తన రెండు వృషభల (ఎద్దులు)ను రోజు మాదిరిగానే మంగళవారం పొలం పనులకువెళ్లి వచ్చిన తర్వాత గడ్డివాము దొడ్డిలో నీళ్ల తాపి, మేతవేసి ఇంటికి వచ్చాడు. కొద్దిసేపటి తర్వాత కోదండ వాము దొడ్డి వద్దకు వెళ్లారు. అప్పటికే రెండు ఎద్దులు పాముకాటుకు గురై విగత జీవులుగా పడి ఉండడం చూసి బోరున విలపించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు,రైతులు అక్కడికి చేరుకుని రైతుకు జరిగిన ఘోరంపై విచార వ్యక్తం చేశారు. రైతుకు ఎంతో ఆసరాగా ఉన్న రెండుఎద్దులు ఇలా పాముకాటుకు గురై మృతి చెందడం బాధాకరమని వాపోయారు. దీంతో రైతుకు దాదాపు లక్ష 30 వేల రూపాయలు నష్టం సంభవించినట్లు రైతులు తెలిపారు. బాధిత రైతు కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

పైర్లను దున్నేస్తున్న రైతులు

ప్రజాశక్తి - దేవనకొండ



ట్రాక్టర్‌తో పత్తి పైరు దున్నుతున్న రైతు

మే నెలలో కురిసిన వర్షాలకు మండలంలో రైతులు సుమారుగా 500 ఎకరాల్లో పత్తి పంటను సాగు చేయగా.. హంద్రీనీవా కాలువల ద్వారా నీటిని పెట్టుకోవచ్చని తలచిన రైతులకు నిరాశ మిగిలింది. కాలువలకు పందికోన రిజర్వాయర్ లోని నీరు రాకపోవడంతో రైతుల తీవ్రంగా నష్టపోయారు. దేవనకొండ గ్రామానికి చెందిన ఎర్రకోటి బోయ మధు అనే రైతు తనకున్న రెండు ఎకరాల విస్తీర్ణంలోని పత్తి పంటను ట్రాక్టర్ సాయంతో ఎర్ర తెగులు సోకడంతో దున్నేశాడు. దీంతో రైతుకు సుమారు రూ. 20000 ఆర్థికంగా నష్టపోయాడు. ఓవైపు వానలు లేక ఎండ తీవ్రత అధికమవడంతో ఎర్ర తెగులు సోకి పత్తి పంట దెబ్బతింది. దీంతో రైతులు చేసేదేమీ లేక దున్నేస్తున్నారు. ది రూపాయలు నష్టపోతున్నారు.

బాధ్యతతో విధులు నిర్వర్తించాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - చిప్పగిరి

బాధ్యతతో విధులు నిర్వర్తించాలని ఎంపీడీవో సివి కొండయ్య సచివాలయ అధికారులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన చిప్పగిరి సచివాలయమును పంచాయతీ కార్యదర్శి బాలన్న ఆధ్వర్యంలో ఎంపీడీవో సివి కొండయ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అటెండెన్స్ రికార్డులను, మూమెంట్ రికార్డులను వారి పనితీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా సమయ భావం పాటించాల న్నారు. మీకు అందుబాటులో గ్రామ వాలంటీర్లు ఉండేలా చూసుకోవా లన్నారు. మీ పనితీ రును పట్టే ఉన్నతాధికారులకు, ప్రభుత్వమునకు మంచి పేరు వస్తుందన్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

క్షయ పట్ల అప్రమత్తం

ప్రజాశక్తి - ఆదోని

క్షయ (టిబి) వ్యాధి పట్ల నిర్లక్ష్యం వహించకుండా అప్రమత్తంగా ఉండాలని మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హర్షిక, డాక్టర్ సాజీదా సూచించారు. మంగళవారం ఆదోని పట్టణంలోని శంకర్ నగర్‌లో, హవన్నపేట్ మ్యాక్ సెంటర్లలో ఎంపిహెచ్ఓ బాబురాజు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. టిబిహెచ్‌విలు సుబ్బమ్మ, లలితమ్మ, మ్యాక్ సెంటర్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిది

ప్రజాశక్తి - గోనెగండ్ల

పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిదని స్కౌట్ మాస్టర్ సంజీవ్ కుమార్ అన్నారు. మంగళవారం గోనెగండ్ల మండల పరిధిలోని చిన్నమరివీడు గ్రామంలో స్కౌట్ విద్యార్థులతో పాఠశాల ఆవరణ శుభ్రం చేయించడంతోపాటు మొక్కలకు పాదులు తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన పెంచడానికి ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR:: KURNOOL
(Application for reference of Dispute to Arbitration)
DISPUTE NO. ARC/KNL/ 76/2022

Between :-
M/S.Chalapathi Chit Fund (P) Ltd., Kurnool, Rep. by its Foreman/N.Sridhar. ...Disputant

V/S

Mr.G.Sudhakar and Others. ...Opponents

Opponents 1 To 6 Notices

Opponent No.1. Mr.Gaddam Sudhakar S/o.G.Daniel, Christain, aged 51 Years, W/as Attender/Ward Attrender, Primary Health Centre, Pagidyala (M), Nandikotkur (P), Kurnool (D).
Opponent No.2. Sale Srinivasulu S/o.S.Lakshmanna, Hindu, aged 58 Years, W/as Binder Cum Ruler, Govt. Regl. Printing Press, Kurnool.
Opponent No.3. Mr.Sabolu Chinna Rao S/o.S.Prakasam, Hindu, aged 51 Years, W/as Binder Cum Ruler, Govt. Regl. Printing Press, Kurnool.
Opponent No.4. Mr.Pinjari Abdul Kareem S/o.P.Dastagiri, Muslim, aged 51 Years, W/as M.P.H.S (Male), Primary Health Centre, Holagunda (M), Adoin (T), Kurnool (D).
Opponent No.5. Mr.Kunta Subbarayudu S/o.K.Venkata Subbaiah, Hindu, aged 48 Years, W/as Binder, Govt. Regl. Press, Kurnool.
Opponent No.6. Mrs.Shaik Fathima W/o.G.Sudhakar, Muslim, aged 43 Years, H.No.11-97-A3, Abbas Nagar, Kurnool.

డిస్ప్యూట్, భాకీ మొత్తము రూ.1,12,499-00 రాబట్టు కొనుటకు గాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 6 అపోనెంట్స్ అయిన మీరు 17-6-2023 వ తేది రోజున ఉదయం 11-00 గంటలకు మీరు కాని మీ తరపున న్యాయవాది కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్, దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించుబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

Hearing Date : - 17-06-2023

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS)
BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBTRATION, KURNOOL.

మహారాజశ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు : ఆదోని
O.S.No.155/2020

Between :
కామిని శ్రీనివాసులు, S/o లేట్ నరసింహులు. ...వాది

V/s

జి.విజయ్ కుమార్, S/o లేట్ జి.గోపాల్ శెట్టి.
...ప్రతివాది

ప్రతివాదికి దావా సమను

To
జి.విజయ్ కుమార్, S/o లేట్ జి. గోపాల్ శెట్టి,
R/o ఇంటి నెం.21/90-1, 2వ రోడ్,
ఎస్.కె.డి.కాలని, ఆదోని -518301, కర్నూలు జిల్లా.

పై నెంబరు దావాలోని వాది, ప్రతివాది అయిన నీపై రెండు ప్రామిసరీ నోట్లకు సంబంధించిన బాకీ వసూలు నిమిత్తము దావా దాఖలు చేసి వున్నారు. పై కోర్టు నుండి మీకు చాలా సార్లు కోర్టు దావా సమన్లు పంపిననూ నీవు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలుపుతున్నాము. సదరు దావా వాయిదా తేది: 14-06-2023న వున్నది. ఉదయం 10.30 గంటలు పై కోర్టునందు నీవుగాని, నీ తరపున న్యాయవాది ద్వారాగాని హాజరు అయ్యి ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలియజేసుకొనవచ్చును. నీవు వాయిదాకు హాజరు కాని యెడల పై కోర్టు వారు సదరు దావాను నీ పరోక్షమున వాది పరముగా తీర్మానించడునని తెలియజేయడమైనది.

//కోర్టు వారి ఆర్డరు మేరకు //

వాయిదా తేది : 14-06-2023

శ్రీ ఎం. వి. లోకేష్ కుమార్,
వాది తరపు వకీలు,
Cell No.9440503289

మహారాజ శ్రీ కర్నూలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.852/2022

అబ్బాస్ అలీ వగైరా. ...వాదులు

-ఎదురి-

వి.హరికేశవ వగైరా. ...ప్రతివాదులు

9వ ప్రతివాదికి దావా సమన్లు

(9) బి.వెంకట సుబ్బారెడ్డి తండి వెంకట్‌రెడ్డి,
వ్యాపారం,ప్లాటు నెం.404, మోడల్ టవర్స్,
గాయత్రిఎస్టేట్, కర్నూలు.

పై నంబరు దావాలో వాదులు దావా షెడ్యూలు ఆస్తిపైన ప్రతివాదులు గానీ వారి తరపున మనుష్యులు గానీ ప్రవేశించకుండా పర్మినెంట్ ఇంజక్షన్ ఉత్తర్వు ఇప్పించమని మరియు వాదులకు ఎలాంటి అభద్రత కలగకుండా(2) దావా ఖర్చులు ఇప్పించమని కోరుతూ దావా దాఖాలు చేసినారు. ఇందులో 9వ ప్రతివాది అయిన మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 21-6-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానింప బడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

షెడ్యూలు:-
The land of Sy.No.154 to an Extent of AC.2.84 Cents situated within the village limits of Joharapuram village of Kurnool mandal,Registration and Sub-Registration District Kurnool.
Boundaries as follows:
East : Remaining Land in same SY.No.
West : Remaining Land in same SY.No.
North : Land of Devaraj.
South : Remaining Land in same SY.No.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 21-06-2023

యస్.యం.డి.హనీఫ్
షేక్.షఫీ,
వాదులు పరం న్యాయవాదులు,
కర్నూలు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, NANDIKOTKUR
I.A.No. 240 of 2022 in O.S.No. 5 of 2022

Dasi Revathi D/o Late Venkata Subba Reddy, W/o D.Rama Chandra Reddy, Hindu, aged 55 years, agriculturist, R/o Plot 108, Telecom Nagar, Check Post Circle, Kurnool Town and District. ...Petitioner/Plaintiff

Versus

Vangala Ugandhar Reddy S/o V.Raghuswami Reddy, Hindu, aged 35 years, Private Job, R/o Flat No. 406, Somisetty Nagar-II, Iswaraya Enclaves, Kurnool Town and District. ...Respondent No.2 / Defendant 7

నోటీసు

యిందుమూలముగా రెస్పాండెంటు నెం.2 కు తెలియజే యడము ఏమనగా వాది కింద కనబరచిన షెడ్యూలు ఆస్తులు నీవు అమ్మకుండా చేయడానికి పై కోర్టులో టెంపరరి ఇంజక్షన్ అర్జీ దాఖలు చేయడము అయినది. నీకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడం ఏమనగా నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల నీవు గానీ నీ తరపున వకీలు ద్వారా గానీ పై కోర్టులో ఆక్షేపణలు తెలుపుకొవడానికి నీకు వాయిదా 14-07-2023 వ తేదిన ఉదయం 10.30 గంటలకు హాజరు కావలెను. నీవు కోర్టు ఆక్షేపణలు తెలియజేయకపోతే నీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 14-07-2023

SUIT SCHEDULE:

Properties situated in Jalakanur Village, Midthur Mandal, Nandikotkur Sub-Registration District, Nandyala District.

Serial No.	Survey Number	Extent
1.	329	Ac. 3-92
	186	Ac. 0-74
		Ac. 4-66

Boundaries:
East : Land of Achamma
West : Land of Gani Sreenivasulu
North : Land of Kottala Balanna
South : Land of Lakshmi Reddy

2. 176-2 Ac. 1-47
176-1 Ac. 0-46
Ac. 1-93

Boundaries:
East : Land of Jamilabi
West : Land of Chakali Maddilety
North : Kaluva
South : Kaluva

3. 167-1 Ac. 2-44
166-3 Ac. 0-64
Ac. 3-08

Boundaries:
East : Land of D. Krishna Reddy
West : Land of Aminabi
North : Kaluva
South : Rastha

4. 122 Ac. 0-30

Boundaries:
East : Land of Kamma Maddilety Reddy
West : Land of Kuruva Linganna
North : Land of Enganna
South : Rastha

5. 107/2 Ac. 1-09
107-1B Ac. 2-03
Ac. 3-12

Boundaries:
East : Land of Chinna Lakshmi Reddy
West : Land of D.Venkateswara Reddy
North : Rastha
South : Vaagu

6. 449/4 Ac. 3-90

Boundaries:
East : Rastha
West : Land of Kypa Venkata Manohar Reddy
North : Land of Achamma
South : Land of Kadhar Basha

7. 449/2 Ac. 1-42

Boundaries:
East : Land of Kathi Pedda Subbanna
West : Land of G.Lakshmamma
North : Land of Katha Venkata Manohar Reddy
South : Land of Kypa Maheswara Reddy

8. 429/3A Ac. 3-10

Boundaries:
East : Land of Kathi Pedda Subbanna
West : Land of G.Lakshmamma
North : Land of Katha Venkata Manohar Reddy
South : Land of Kypa Maheswara Reddy

9. 429/2 Ac. 1-23

Boundaries:
East : Land of K. Seshi Reddy
West : Land of K.Yellamma
North : Land of Achamma
South : Land of Kypa Narayana Reddy

10. 483 Ac. 4-37

Boundaries:
East : Land of Kuruva Venkateswarlu
West : Land of Alle brahmam
North : Land of Ramalinga Reddy
South : Land of Kamma Subba Reddy

11. 14 Ac. 6-20

Boundaries:
East : Land of Ramalinga Reddy
West : Rastha
North : Kaluva
South : Land of Mala Devanna

అడ్రస్
బి. రంగస్వామి, అడ్వకేట్,
అర్జీదారు పరం వకీలు, నందికొట్కూరు,
సెల్ : 8500979111





నందికొట్కూరు మున్సిపాలిటీ కార్యాలయం

నిబంధనలకు నీళ్లు

- ఇష్టారాజ్యంగా ప్రయివేటు పాఠశాలల నిర్వహణ
- కన్నెత్తి చూడని అధికారులు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

నాలుగు ఇరికిరుకు గదులు, భవనాల్లో తరగతులు... ఇదీ చాలా ప్రయివేట్ పాఠశాలల తీరు. నిబంధనలను పక్కనపెట్టి కనీసం విద్యార్థులకు మైదానం లేకుండా పాఠశాలలను అడ్డగోలుగా నడిపేస్తున్నారు. వాటిని పర్యవేక్షించాల్సిన అధికారులు పైపైన తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారు...

విద్యాధికారులు మాముళ్ల మత్తులో మునిగి ప్రయివేట్ పాఠశాలలకు అడ్డగోలుగా అనుమతులు ఇస్తున్నారు. ప్రయివేట్ పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా అనుమతులు ఇస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని కాలరాస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 30 శాతం ప్రయివేట్ పాఠశాలలు కనీస నిబంధనలను పాటించడం లేదు. తరగతి గదుల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. వెలుతురు, గాలితో పాటు శుభ్రత ఉండాలి. చాలా పాఠశాలల్లో రేకుల భవనాలే తరగతి గదులుగా కొనసాగుతున్నాయి. ఎలాంటి వెలుతురు ఉండడం లేదు. 40 శాతం ప్రయివేట్ పాఠశాలల్లో పిల్లలకు



ఆడుకోవడానికి కూడా మైదానం లేదు. అనుమతుల సమయంలో విద్యాశాఖ చేతివాటం వల్ల విద్యార్థులకు క్రీడా సౌకర్యాలు ఎండమావిగా మారుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో పాఠశాలల్లో 1000 చదరపు మీటర్లు, గ్రామీణ, ఇతర ప్రాంతాల్లో 2000 చదరపు మీటర్ల ఆటస్థలం తప్పని సరిగా ఉండాలి. పాఠశాల పక్కా భవనంలో నిర్వహించాలి. కానీ చాలా పాఠశాలలు రేకుల షెడ్డుల్లో నిర్వహిస్తున్నాయి.

విద్యాహక్కు చట్టం ఏం చెబుతోంది..

విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 12 ప్రకారం ప్రతి ప్రయివేట్ పాఠశాల యాజామాన్యం 25 శాతం సీట్లలో ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం, వార్షిక ఆదాయం రూ.60 వేలలోపు ఉన్నవారి పిల్లలకు 6 శాతం, అనాథలకు 5 శాతం సీట్లు కేటాయించి ఉచిత విద్యనందించాలి. ప్రయివేట్ పాఠశాలలు అమలు చేయకపోవడంతో పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. సెక్షన్ 13 ప్రకారం విద్యార్థులను పాఠశాలలో చేర్పించుకునేందుకు ఎలాంటి పరీక్షలూ నిర్వహించకూడదు. కానీ కొన్ని పాఠశాలలు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తూ తల్లిదండ్రుల నుంచి డబ్బు మింగుతున్నాయి. సెక్షన్ 23 ప్రకారం డిఎడ్, బిఎడ్ పూర్తి చేసిన వారిని ఉపాధ్యాయులుగా నియమించాలి. కానీ చాలా పాఠశాలలు పది, ఇంటర్, డిగ్రీ చదివిన వారితో పాఠాలు బోధిస్తున్నాయి. ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు ఈ నిబంధనలను పాటించకుండా దోపిడీకి పాల్పడుతున్నా, ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప, వారిపై చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలున్నాయి. విద్యాధికారులు పర్యవేక్షణను గాలికొదిలేయడంతో ప్రయివేట్ యాజమాన్యాలు, కార్పొరేట్ బడులు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నాయి.

క్యాబినెట్ నిర్ణయంతో తీరని అన్యాయం

- ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కాంట్రాక్టు నర్సులు నిరసన

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ విషయంలో రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం చాలా మంది కాంట్రాక్టు ఉద్యోగులకు తీరని అన్యాయం చేసేలా ఉందని ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ గిరి శంకర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో కాంట్రాక్టు నర్సులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాబినెట్ నిర్ణయం ప్రకారం వైద్య విధాన పరిషత్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కంట్రోల్ కింద 70 మంది మాత్రమే రెగ్యులర్ కావడానికి ఆస్కారం ఉందన్నారు. కానీ వైద్యశాఖలో 2015, 2016లో చాలామంది కాంట్రాక్టు ఉద్యోగులు డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ ద్వారా నియమించినట్లు చెప్పారు. 2014 తర్వాత 2.6.2022 వరకు 9017 మంది ఉద్యోగులు ఉన్నారని, మొత్తంగా 6 వేల మందికి పైగా అన్యాయం జరుగుతుందన్నారు. కావున సిఎం ఐదేళ్ళు పైబడిన ప్రతి ఒక్క కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బంది శైలజ, మల్లికా, సంపత్, త్రివేణి, విజయలక్ష్మి, సుబ్బమ్మ, ఉషారాణి, ప్రశాంతి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఆస్పత్రి ఆవరణలో ధర్నా చేస్తున్న నర్సింగ్ సిబ్బంది

అంతరాయం లేకుండా నీటి సరఫరా

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్
- జల్ జీవన్ మిషన్ పథకం పనులు పరిశీలన

ప్రజాశక్తి - పాణ్యం

మంచినీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పాణ్యం మండలంలోని కాటసాని రాంభూపాల్ రెడ్డి తండాలో జలజీవన్ మిషన్ పథకం కింద 25 లక్షలతో మంజూరై పూర్తయిన తాగునీటి పైపులైన్లను, కుళాయిలను, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తండాలోని ప్రజలతో ముఖాముఖి నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రెయినేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, రోడ్డు చదును తదితర సమస్యలను కలెక్టర్‌కు తండా ప్రజలు విన్నవించారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఇంటి ఆవరణలో ఉందని, ఇతర ప్రదేశానికి మార్పించాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరుపక్కల గ్రావెల్ మట్టితో సమాంతరంగా చదును చేయాలని అధికారులను ఆదేశించారు. మురికి కాలువలను శుభ్రపరిచి డ్రెయినేజీ వ్యవస్థను మెరుగు పరచడంతో పాటు మంచినీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని ఎంపీడీవోకు సూచించారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మార్పురనకు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకును పరిశీలించి శుభ్రపరచిన తేదీని రాయాలని సూచించారు. మంచినీటి కొళాయిలు, ఏర్పాటు చేసిన పైపులైన్ల నాణ్యతను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మనోహర్, డిఈఈ మధుసూధన్, ఏఈ మధుశేఖర్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.



జల్ జీవన్ మిషన్ పథకం కింద ఇంటింటికి వేసిన కుళాయిల నుంచి నీటి సరఫరాను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

అభివృద్ధికి ఆమడదూరం..

- ఆధునీకరణకు నోచని నందికొట్కూరు మున్సిపాలిటీ
- శిథిలావస్థలో మున్సిపల్ భవనాలు
- శాపంగా మారిన నేతల మధ్య సమన్వయ లోపం

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణం మున్సిపాలిటీగా మారినా అభివృద్ధికి మాత్రం ఆమడదూరంలోనే ఉంది. పట్టణంలో అనేక ఏళ్ళ క్రితం ఉన్న వసతులతోనే ప్రజలు కాలం వెళ్లదీస్తున్నారు. 2011లో మున్సిపాలిటీగా మారినా ప్రభుత్వం చెప్పుకోదగ్గ ఒక్క అభివృద్ధి పనీ చేయలేదు. కూరగాయల మార్కెట్, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, మౌలిక వసతుల కల్పన వంటివి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. వైసిపిలో రెండు గ్రూపులుగా చీలిపోవడం, నేతల మధ్య సమన్వయ లోపం ఉండడంతో అభివద్ధి పనులు ముందడుగు పడడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



నత్తనడకన సాగుతున్న భారీ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు

నందికొట్కూరు మున్సిపాలిటీ నాలుగు మండలాలకు కూడలిగా ఉన్నా పట్టణం అభివృద్ధిలో వెనుకబడింది. ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు మారుతున్నా ఆశించినంత పురోగతి లేదు. ఇతర అనేక పట్టణాలు వేగంగా పురోగతి సాధిస్తున్నా నందికొట్కూరు మున్సిపాలిటీ పరిస్థితి మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. 1940 నాటి భవనాలలోనే మున్సిపల్ అధికారులు ప్రభుత్వ కార్య కలాపాలు సాగిస్తున్నారు. జిల్లాల పునర్విభజన సమయంలో నందికొట్కూరు మున్సిపాలిటీ నంద్యాల జిల్లాలో కలిసింది. దీంతో నందికొట్కూరు పట్టణం అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆశించినా నిరాశే మిగిలింది. నగర పంచాయతీగా ఉన్న నందికొట్కూరు 2011లో మున్సిపాలిటీగా రూపాంతరం చెంది 23 వార్డులుగా ఉన్న పట్టణం మున్సిపాలిటీ 2020 ఎన్నికల నాటికి 29 వార్డులకు విస్తరించింది. ప్రజా ప్రతినిధుల మధ్య సమన్వయ లోపం, స్వార్థ రాజకీయాలు అభివృద్ధికి శాపంగా మారాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రతిపాదనలు దాటని పనులు : నూతన మున్సిపల్ భవన నిర్మాణం ప్రతిపాదన దాటలేదు. మాంసం, చికెన్ విక్రయాలు, పండ్ల వ్యాపారాలు రోడ్లపైనే కొనసాగుతున్నాయి. తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూ.109 కోట్లతో అలగనూరు చెరువు నుండి చేపట్టిన పనులు పూర్తికాలేదు. ఇంటింటికి తాగునీటిని అందించేందుకు జల జీవన్ మిషన్ ఫేజ్-2 కింద రూ.41 కోట్లతో ప్రారంభమైన పనులు నత్తనడకన సాగు తున్నాయి. పూలు, పండ్ల వ్యాపారులకు మార్కెట్ కేటాయింపు జరగలేదు. ట్రాఫిక్ సమస్య పరిష్కారం కాలేదు. ఆటో స్టాండ్ ఏర్పాటు జరగలేదు. పట్టణంలో అంతర్గత రోడ్లు దెబ్బతిన్నాయి. కర్నూలు-గుంటూరు రహదారిపై సెంట్రల్ లైటింగ్, డివైడర్, సిగ్నళ్లు ఏర్పాటు చేయలేదు. దీని కోసం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2016లో రూ.50 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. కానీ పనులు అటకెక్కాయి. కెజి రోడ్డు విస్తరణ జరిగినా షాపు యజమానులకు నష్టపరిహారం చెల్లించలేదు. పగిడ్యాల రోడ్డు, నంద్యాల రోడ్డు విస్తరణ చేపట్టలేదు. 45 వేల జనాభా కలిగిన నందికొట్కూరు మున్సిపాలిటీలో సామూహిక మరుగుదొడ్ల సమస్య వేధిస్తోంది. మెప్మాకు సొంత భవనం లేదు. రూ.1.56 కోట్లతో 2014లో ప్రారంభమైన ముస్లింల షాదీఖానా నేటికి పూర్తి కాలేదు. రాజకీయ విభేదాల కారణంగానే అభివృద్ధికి నష్టం కలుగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అభివద్ధికి నోచుకోని దళిత కాలనీలు : పట్టణంలో సిసి రోడ్లు కొన్ని వార్డులకే పరిమితం అవుతున్నాయి. దళితుల కాలనీల్లో రోడ్లు, మురికి కాలువలు ఏర్పాటు చేయడం లేదు. కాలనీలో విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. అక్కడక్కడా మురుగునీటి కాలువలు నిర్మించలేదు. మహిళలకు సామూహిక మరుగుదొడ్ల సమస్య వేధిస్తోంది. ఇందిరా నగర్‌లో వాటర్ ట్యాంకు చుట్టూ పందులు ఆవాసం ఏర్పరుచుకున్నాయి. ట్యాంకు వద్ద మురుగునీరు చేరి దుర్వాసన వెదజల్లుతోంది. పక్కనే అంగన్ వాడీ కేంద్రం ఉంది. పందులు, దోమల బెడదతో పిల్లలు రోగాల బారిన పడుతున్నారు.

పన్నులు పెంచుకోవటానికే తప్ప అభివృద్ధి శూన్యం..



పన్నులు పెంచుకోవటానికే మున్సిపాలిటీ చేశారు తప్ప అభివృద్ధి మాత్రం శూన్యం. నగర పంచాయతీని మున్సిపాలిటీ చేయడం వల్ల వ్యవసాయ కూలీలు ఉపాధి పనులు కోల్పోయారు. మున్సిపాలిటీ చేసిన తర్వాత ఇంటి, నీటి, చెత్త పన్నులు, రిజిస్ట్రేషన్లు విపరీతంగా పెంచి ప్రజలపై భారాలు వేశారు. కెజి రోడ్డుపై డివైడర్ ఏర్పాటు చేసి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలి. ఐదు కిలోమీటర్ల దూరంలో కృష్ణ, తుంగభద్ర వాటర్ పుష్కలంగా ఉన్న నందికొట్కూరుకు సాగునీరు లేకపోవడంతో వ్యవసాయం అభివృద్ధి కావడం లేదు. మున్సిపాలిటీలో పరిశ్రమలు స్థాపించడానికి నీటి సదుపాయం లేక కొత్తగా ఏవీ రావడంలేదు. ఇప్పటికైనా నందికొట్కూరు పట్టణాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు అన్ని వసతులు కల్పించాలి.

- ఎం.నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు .

రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



ప్రజలపై ధరల భారం : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆత్మకూర్

జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి ప్రజలపై ధరల భారం విపరీతంగా మోపారని, ప్రశ్నించే గొంతుకులపై దాడులు కొనసాగిస్తున్నారని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని గరీబ్ నగర్‌లో ఆయన ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కాలనీ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల పాలనలోనే రాష్ట్రం అన్ని విధాలగా వెనుకబడిపోయిందని అన్నారు. ఈ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఇటీవల టిడిపి ప్రకటించిన మేనిఫెస్టో పట్ల ప్రజలు పెద్ద ఎత్తున ఆకర్షితులవుతున్నారని, భవిష్యత్తులో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జట్టి వేణుగోపాల్, అబ్దుల్లాపురం భాష, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కలీముల్లా, స్థానిక నాయకులు నాగూర్ ఖాన్, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా బట్టీలపై దాడులు

- 300 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

ప్రజాశక్తి - అవుకు

అవుకు మండలంలోని ఇస్రా నాయక్ తండా గ్రామ పరిసరాల్లోని కొండల్లో నాటుసారా బట్టీలపై బనగానపల్లె సెబ్ పోలీసులు మంగళవారం తెల్లవారుజామున దాడులు చేశారు. బనగానపల్లె సెబ్బు ఎస్ఐ దౌలత్ ఖాన్ మాట్లాడుతూ 300 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశామని, నాటు సారా తయారు చేస్తున్న వాత్యా శంకర్ నాయక్‌ను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఈ దాడుల్లో బనగానపల్లె సెబ్ సిబ్బంది పాల్గొన్నారు.

కొలతల ప్రకారం పనులు : ఎంపిడిఒ

ప్రజాశక్తి - పగిడ్యాల

ఉపాధి కూలీలకు కొలతల ప్రకారం పనులు చూపించి నిర్వహించాలని ఎంపీడీవో వెంకటరమణ సిబ్బందికి సూచించారు. మంగళవారం పగిడ్యాల, సంకిరేణి పల్లె గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడారు. కొలతల ప్రకారం పనులు చేసినప్పుడే సరైన వేతనం పడుతుందని కూలీలకు సూచించారు. పనుల్లో ఎటువంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, అవకతకలు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కూలీలతో సక్రమంగా మస్టర్లో సంతకాలు చేయించుకోవాలన్నారు.

నాటకీయ పరిణామాల మధ్య ఎఒ స్వప్నిక బదిలీ

- అవుకు నుంచి గోస్పాడు మండలానికి.. - రాజకీయం ముందు అధికారం బోల్తా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వ్యవసాయ శాఖను ప్రక్షాళన చేసేందుకు ఉన్నతాధికారులు తీసుకుంటున్న నిర్ణయాలు రాజకీయం ముందు బోల్తా పడుతున్నాయి. గత మూడు రోజుల కిందట జిల్లా కలెక్టర్ ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొందరు డీలర్లు ముందస్తు సమాచారంతో షాపులను మూసుకుని వెళ్లిపోయారు. ఈ సంఘటనను సీరియస్‌గా తీసుకున్న జిల్లా కలెక్టర్ మండల వ్యవసాయ అధికారి స్వప్నికపై బదిలీ వేటు వేశారు. ఆఘామేఘాలపై రాత్రికి రాత్రే బదిలీ ఉత్తర్వులు కలెక్టర్ జారీ చేశారు. నంద్యాల నుండి అవుకు మండలానికి బదిలీ చేశారు. అక్కడి ఏవో ప్రసాదరావును నంద్యాలకు బదిలీ చేశారు. ఈ బదిలీపై తీవ్ర దుమారమే లేచింది. బదిలీని సీరియస్‌గా తీసుకున్న ఏవో స్వప్నిక తనకున్న రాజకీయ పలుకుబడితో ఉన్నతాధికారుల జీవోలనే మార్చి తనకు అనుకూలంగా ఉన్న గోస్పాడు మండల ఏవోగా ఉత్తర్వులు తెచ్చుకున్నారు. ఎఒకు డీలర్ల అసోసియేషన్ మద్దతు తోడు కావడంతో జిల్లా అధికారులు తలొగ్గక తప్పలేదు.. రాజకీయం ముందు జిల్లా కలెక్టర్ ఆదేశాలు గంగలో కలిసిపోయాయి. వ్యవసాయ శాఖ కమిషనర్ ఆర్డర్స్‌లో మార్పు చేయాల్సి వచ్చింది. చివరకు రాజకీయం మందు అధికారం రాజీకొచ్చి గోస్పాడు ఏవో అబ్దుల్ హక్‌ను అవుకు ఏవోగా మార్పు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ఉన్నతాధికారి మాట నెగ్గించుకున్నారా..? లేక అధికార పార్టీ నేతలు పంతం నిలబెట్టుకున్నారా.? ఈ పాచికలో బలి అయింది ఏవో అబ్దుల్ హక్ అనే చర్చ వ్యవసాయ శాఖలో మొదలైంది.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.ఏసురత్నం

ప్రజాశక్తి - నంద్యాల

అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు వి.యేసురత్నం, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నిర్మలమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు శోభా రాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు నెలల పెండింగ్ వేతనాలు, కూరగాయల బిల్లులు, కేంద్రాల అద్దెలు వెంటనే ఇవ్వాలన్నారు. రేషన్ సరుకులను కేంద్రానికి ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. పిల్లల ఆధార్ తీయించడానికి సచివాలయ ఉద్యోగులకు అప్పగించాలని కోరారు. కొత్తగా మంజూరైన బిల్డింగులను నాడు-నేడు కింద ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలన్నారు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి అంగన్వాడి వర్కర్లపై పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. అర్హులైన మినీ అంగన్వాడీ ఆయాలకు వెంటనే ప్రమోషన్ ఇవ్వాలన్నారు. కొత్తగా చేరిన అంగన్వాడీ వర్కర్స్‌కు, ఆయాలకు వెంటనే తంబ్‌లను జత చేయాలని, స్కానర్‌లను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. రిటైర్ అయిన వారికి పెన్షన్ ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం అమలు చేయాలని, మెనూ చార్జీలు పెంచాలన్నారు. ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం రాయవారిపల్లె అంగన్వాడీ వర్కర్ హనుమంతయమ్మ ను ట్రాక్టర్‌తో ఢీకొట్టి చంపిన వైసిపి నాయకుడు కొండలరావును వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని, వర్కర్ కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో వెంకటలక్ష్మి, డి.నిర్మలమ్మ, సునీత, నాగరాణి, హరితమ్మ, భాగ్యమ్మ, శ్రీదేవి, నాగలక్ష్మి, సావిత్రి, రేణుక, సుశీలమ్మ, మదార్ బి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పౌష్టికాహారాన్ని అందించండి

- ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు అధికారిణి నిర్మల

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని సకాలంలో అందించాలని జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని నిర్మల అన్నారు. మంగళవారం ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ కేంద్రాల పనితీరును మెరుగు పరిచేందుకు వచ్చానన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మొత్తం 240 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయన్నారు. కేంద్రాలలో తల్లి, చిన్నారులు, గర్భవతులు, బాలింతల ఆధార్ కార్డును రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. జూన్ ఒకటో తారీకు నుంచి టిహెచ్ ఆర్ పంపిణీ చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఆళ్లగడ్డ ప్రాజెక్టు పరిధిలో ప్రీస్కూల్ స్టెత్ పెంచాలన్నారు. ఈ నెల ఒకటో తారీకు నుంచి అంగన్వాడి బాట కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఐదు సంవత్సరాలు దాటిన చిన్నారులందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో కిశోర బాలికలు ఉన్నట్లయితే వెంటనే తమకు తెలపాలన్నారు. ప్రతి విహెచ్ఎ పిల్లలకు బ్యాడ్ టచ్, గుడ్ టచ్ పైన ఎవేర్నెస్ చేసి వారిని సంరక్షించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని తేజేశ్వరి, సూపర్వైజర్లు పార్వతి, అనురాధ, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రాజెక్టు అధికారిణి నిర్మల



విజేతకు బహుమతిని అందజేస్తున్న నాయకులు రామలింగేశ్వర రెడ్డి

బండలాగుడు పోటీల్లో విజేతగా ఎస్.కొత్తూరు వృషభాలు

ప్రజాశక్తి - పాములపాడు

మండలంలోని తుమ్మలూరు గ్రామంలో సుంకుల పరమేశ్వరి దేవాలయ ప్రతిష్ట సందర్భంగా వృషభాలకు బండలాగుడు పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ పోటీలను వైసిపి మండల నాయకులు జి. రామలింగేశ్వర రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృషభాల పోటీలు తెలుగు సంప్రదాయాలకు చిహ్నమన్నారు. పండగలు, ప్రతిష్ట సందర్భాలలో ఇలాంటి పోటీలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ పోటీలకు 15 జతల ఎద్దులు పాల్గొన్నాయి. మొదటి విజేత ఎస్.కొత్తూరు బీరంబుల్స్‌కు దాత రామలింగేశ్వర రెడ్డి రూ. 30 వేలు ప్రదానం చేశారు. రెండో విజేత పాములపాడు మండలం తుమ్మలూరు గ్రామం టి సురేష్ వృషభాలకు రూ. 20 వేలు, మూడవ విజేత సోమయాజుల పల్లె యాగాల నరసయ్య వృషభాలకు రూ. 15 వేలు, నాలుగో విజేత పంచలింగాల బైరంపోగు బుల్స్‌కు రూ. 10 వేలు, ఐదో విజేత కడివెళ్లిరంగస్వామి వృషభాలకు రూ. 5 వేలు, ఆరో విజేత ఏ.కోడూరు చాగంటి నాగేశ్వర్ రెడ్డి ఎద్దులకు రూ. 4 వేలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచి వనమాల ప్రసాదరావు, నాయకులు వెంకటేశ్వర రెడ్డి, ధనారెడ్డి, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

వెదురు వేలం

ప్రజాశక్తి - మహానంది : మండలంలోని గాజులపల్లె ఆర్ఎస్ డిపోలో మంగళవారం నిర్వహించిన వెదురు వేలంలో రూ. 24.20 లక్షల ఆదాయం వచ్చినట్లు డిఎఫ్ఒ వినీత్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ స్థానిక అటవీశాఖ డిపోలో మూడు తరగతుల్లోని 88,500 వెదుర్లకు వేలాలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ వేలం పాటలో ఎఫ్ఆర్ఓ ఈశ్వరయ్య, సిబ్బంది కాశీం, శ్రీనివాసులు, సత్యనారాయణ, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



వెదురు వేలం నిర్వహిస్తున్న అధికారులు


వార్డ్ బాయ్‌లను హెచ్చరిస్తున్న డిప్యూటీ సూపరింటెండెంట్

ప్రజాశక్తి వార్తకు స్పందన

వార్డ్ బాయ్స్‌కు షోకాజ్ నోటీసులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల ప్రభుత్వాస్పత్రిలో 'రోగి సహాయకులే వార్డ్ బాయ్‌లుగా..' శీర్షికన మంగళవారం ప్రచురితమైన వార్తకు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ స్పందించారు. విధుల నిర్వహణలో అలసత్వం, నిర్లక్ష్యంగా ఉన్న వార్డ్ బాయ్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. మంగళవారం కూడా రోగులను స్ట్రెచర్‌పై వారి బంధువులే తీసుకుపోతుండటం మీడియా కంట పడింది. ఈ విషయమై రోగులను విచారించగా వార్డ్ బాయ్ అందుబాటులో లేనందువలనే తాము తీసుకుపోతున్నా మని చెప్పారు. ఈ విషయాన్నీ డిప్యూటీ సూపరింటెండెంట్ దృష్టికి తీసుకుపోగా స్పందించిన ఆయన వెంటనే నర్సింగ్ సూపరింటెండెంట్‌ను పిలిచి ఆరా తీశారు. వార్డ్ బాయ్స్‌ను పిలిపించి వారికి షోకాస్ నోటీసులు జారీ చేశారు. ఇచ్చిన నోటీసులకు సరైన వివరణ ఇవ్వకుంటే ఉద్యోగాల నుండి తొలగిస్తామని డిప్యూటీ సూపరింటెండెంట్ హెచ్చరించారు.

నంద్యాల మండల ఎఒగా ప్రసాద్ రావు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల మండల వ్యవసాయ అధికారిగా ప్రసాదరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఎఒ స్వప్నికను అవుకుకు బదిలీ చేశారు. అవుకు ఎఒను నంద్యాల మండలానికి బదిలీ చేశారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం

- సీనియర్ సివిల్ జడ్జి ఎస్.తంగమని

ప్రజాశక్తి-డోన్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్ తంగమని పేర్కొన్నారు. మంగళవారం డోన్ పట్టణంలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి ఎస్.తంగమని, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ హనీషాలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల పర్యావరణంలో కాలుష్యాన్ని తగ్గించవచ్చన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పి.శివరామ కృష్ణ, మున్సిపల్ స్టాండింగ్ లీగల్ అడ్వైజర్ ఎన్.నరసింహుడు, మహిళా న్యాయవాదుల ప్రతినిధి మీనగకుమారి, మంగమూరి శీను, ఎం.గోపాల్ రెడ్డి, ఎం.నాగభూషణం రెడ్డి, ఎస్‌టి హరుణ్, వేణుగోపాల్ గౌడ్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న సీనియర్ సివిల్ జడ్జి ఎస్.తంగమని

తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలి

- పట్టణ మాజీ సర్పంచి బిసి రాజారెడ్డి

- విద్యార్థులకు రూ. 3 లక్షల 30 వేలు నగదు పారితోషికం పంపిణీ

ప్రజాశక్తి - బనగానపల్లె

విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని పట్టణ మాజీ సర్పంచి బిసి రాజారెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి కే.శి. బిసి గుర్రెడ్డి, బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు నగదు పారితోషికం పంపిణీ చేశారు. ముందుగా బిసి రాజారెడ్డి, వ్యక్తిత్వ వికాస నిపుణులు, ప్రముఖ సినీ నటుడు గుండు సుదర్శన్‌లు బిసి గుర్రెడ్డి , బిసి లక్ష్మమ్మ దంపతుల చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం నియోజకవర్గంలోని 53 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున మొత్తం రూ. 3 లక్షల 30 వేలు నగదు ప్రోత్సాహం, మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు మాత్రమే తమ పిల్లలు తమ కంటే గొప్పవాళ్లు కావాలని కోరుకుంటా రని తెలిపారు. నేటి యువతలో చాలా వరకు పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులను విస్మరిస్తుండడం బాధాకరమన్నారు. అనంతరం గుండు సుదర్శన్ మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులే మంచి కోచ్‌లా వ్యవహరించాలన్నారు. పిల్లల్లోని భయాలు, బాధలు, లోపాలను తెలుసుకుని వారిలో ఆత్మవిశ్వాసం నింపాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్‌ఎం ఐఎన్ పక్కీరారెడ్డి, పట్టణ ఉప సర్పంచి బురానుద్దీన్, రిటైర్డ్ ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, గోకులదిన్నె మధుసూదన్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రాయలసీమ సలాం, నాయకులు టిటోప్ కలాం, అల్తాఫ్ హుస్సేన్, షేక్షావలి, అహమ్మద్ హుస్సేన్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


విద్యార్థులకు మెమెంటోలో, నగదు బహుమతులను అందజేస్తున్న బిసి రాజారెడ్డి, వ్యక్తిత్వ వికాస నిపుణులు, సినీ నటుడు గుండు సుదర్శన్


సిఎం సహాయక నిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

సిఎం సహాయనిధి పేదలకు వరం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

సిఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో 18వ విడత ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 11 మంది లబ్ధిదారులకు 18 లక్షల 23,000 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో ఇప్పటివరకు 18 విడతల్లో 883 మంది లబ్ధిదారులకు రూ. 5 కోట్ల 8 లక్షల 64 వేల 500 చెక్కులను అందజేసినట్లు తెలిపారు. బనగానపల్లె పట్టణంలో 22 కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి అయిందని, త్వరలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆసుపత్రి ప్రారంభోత్సవం చేస్తామని తెలిపారు. సుమారు 20 మంది డాక్టర్లు వివిధ జబ్బులకు ఇక్కడ సేవలు అందిస్తాని పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటం : సిపిఐ

ప్రజాశక్తి - పగిడ్యాల

నందికొట్కూరు నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ప్రత్యక్ష పోరాటాలు చేపడతామని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు తెలిపారు. మంగళవారం మండలంలోని ప్రాతకోట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిపిఐ సమితి మండల స్థాయి సమావేశాలను సిపిఐ మండల నాయకులు అబ్దుల్ మజీద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజవర్గ ప్రజలు అనేక దశాబ్దాలుగా తాగు, సాగునీరు కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యలపై పోరాటాలకు సిద్ధంకావాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డయేరియా లక్షణాలు గుర్తించాలి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలో డయేరియా లక్షణాలు ఉన్న పిల్లలను గుర్తించి వారిని ఆసుపత్రి రెఫర్ చేయడంతో పాటు ప్రతి ఇంటికి ఒఆర్‌ఎస్ ప్యాకేట్స్ అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డా. ఆర్ వెంకటరమణ ఆశాలకు, వైద్య సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని గాంధీనగర్‌లో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఆశాలు, వైద్య సిబ్బందికి ఉధృతి అతిసార వ్యాధి నియంత్రణ పక్షోత్సవాలపై డిఐఓ డాక్టర్ ప్రభావతి దేవితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 5 నుండి ప్రారంభమైన ఉధృతి అతిసార వ్యాధి నియంత్రణ పక్షోత్సవాలను 17వ తేదీ వరకు జరుగుతాయని చెప్పారు. డిఐఒ మాట్లాడుతూ ప్రజలందరు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ కారక్రమంలో ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొనారు. **గడివేముల :** ఇంటి చుట్టు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారి తేజస్విని తెలిపారు. మంగళవారం గడివేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మలేరియా మహోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **చాగలమర్రి :** అవగాహనతో దోమలు వృద్ధి చెందకుండా నివారించడం ద్వారానే మలేరియాను నివారించవచ్చని మండల వైద్యాధికారి ఇమ్రాన్ తెలిపారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవ ర్యాలీని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బంది నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు శివమోహన్, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ, సూపర్‌వైజర్‌లు రామలింగారెడ్డి, రామచంద్రుడు, ప్రమీలమ్మ, ఎంఎల్‌హెచ్‌పిలు, వైద్య సిబ్బంది, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


నంద్యాల : అతిసారా నివారణ పక్షోత్సవాల పోస్టర్ను ఆవిష్కరిస్తున్న డిఎంహెచ్ఒ


చాగలమర్రి : ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



ప్రతి గడపకు సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకుని అమలు చేస్తున్నారని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి తెలిపారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డు గుడిపాటి గడ్డ సచివాలయ పరిధిలో 111వ రోజు వార్డు ఇన్చార్జి దండే సుధాకర్, కోఆప్షన్ సభ్యులు పడకండ్ల సుబ్రహ్మణ్యం, మాజీ కౌన్సిలర్ దండే బొజ్జయ్య ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాస్, రాష్ట్ర ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సిద్ధం శివరాం, వార్డు వైసిపి నాయకులు దండే శ్రీనివాసులు, అమీర్, గన్ని బ్యాగ్స్ సేక్ష, మున్సిపల్ కౌన్సిలర్స్ కలాం భాష, మజీద్, వార్డు నాయకులు, అధికారులు, వాలంటరీలు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి : ఐఎఫ్‌టియు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఎక్స్‌రే ప్లాంటు, ఈసీ మిషన్లను మరమ్మతు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు వై.ఆశీర్వాదం జిల్లా కలెక్టర్‌ను కోరారు. మంగళవారం ఐఎఫ్‌టియు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో 38 వేల మంది ప్రజల నివాసం ఉంటున్నారని, వీరే కాకుండా వేలాదిమంది యాత్రికులు శ్రీశైల పుణ్యక్షేత్రానికి నిరంతరం వస్తుంటారని తెలిపారు. ప్రభుత్వాస్పత్రిలో ఆపరేషన్ థియేటర్ ఉన్నప్పటికీ నిపుణులైన డాక్టర్లు, సిబ్బంది లేకపోవడంతో ఇక్కడ ఆపరేషన్లు జరగట్లేదని అన్నారు. తక్షణమే అన్ని జబ్బులకు ఆపరేషన్లు జరిగేలా చర్యలు చేపట్టాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు మండల అధ్యక్షుడు వై.శీను, మల్లికార్జున, అధ్యక్షుడు బెనహర్, ఎస్కే వలి, వెంకటేశ్వర్లు, కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దమర్రివీడు పాఠశాల హెచ్‌ఎంకు డాక్టరేట్

ప్రజాశక్తి - శ్రీశైలం

పెద్దమర్రివీడు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వై.ధనరాజు డాక్టరేట్‌ను అందుకున్నారు. 'ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల భోధన సామర్థ్యం, బోధన ఆసక్తి,ఉపాధ్యాయుల సమర్థత' అంశంపై డా.సి.గ్రేస్ ఇందిరా, రీసర్చ్ సూపర్వైజర్, అసోసియేట్ ప్రొఫెసర్, ఎస్‌జెసిఇఇ, గుంటూరు వారి పర్యవేక్షణలో పరిశోధన (పిహెచ్‌డి) పూర్తి చేసినందుకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వారు డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఉపాధ్యాయులు, అధికారులు, బంధువులు, స్నేహితులు అభినందనలు తెలియజేశారు.




అన్నదానం చేస్తున్న దృశ్యం

అనాథ వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : పట్టణంలోని సద్దాం కాలనీలోనీ సత్య రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమంలోని అనాథ వృద్ధులకు పట్టణానికి చెందిన పెద్ద సుబ్బన్న కుమారులు పెద్ద సుబ్బరాయుడు, చిన్న సుబ్బరాయుడు, వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు పెద్ద సుబ్బన్న జ్ఞాపకార్థం అన్నదానం మంగళవారం చేశారు. అలాగే పట్టణంలో మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెద్ద సుబ్బరాయుడు, వారి సోదరులు మాట్లాడుతూ తమ తండ్రి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు..

ఆలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని పలుకూరు గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి బేతంచర్లకి చెందిన గౌరు వెంకటరామిరెడ్డి అలియాస్ పొక్కిలింగు రామిరెడ్డి ఇచ్చిన రూ. 75 వేలు విరాళాన్ని బేతంచెర్ల విజయుడు ఆలయ కమిటీ సభ్యులకు మంగళవారం వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా వడ్డేపేట కాలనీవాసులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి సహకారం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిత్య అన్నదాన సంస్థకు విరాళం

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవి దేవస్థానంలోని నిత్య అన్నదాన సంస్థకు భక్తులు రూ.71 వేలు విరాళం ఇచ్చినట్లు ఆలయ ఈవో రామానుజన్ మంగళవారం తెలిపారు. కోవెలకుంట్ల మండలం కలుగొట్ల గ్రామానికి చెందిన నంది రెడ్డి వెంకటసుబ్బారెడ్డి భార్య లక్ష్మీదేవిలు విరాళం అందజేశారు.

అమ్మ వారికి మాజీ ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - చాగలమర్రి : మండలంలోని కదిరిపురం తండాలో మారమ్మ, సేవాలాల్ మహరాజ్ జాతర గిరిజనులు జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతరకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి వీరభద్రుడు,సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, సర్పంచ్ ప్రతాపరెడ్డి, వైసీపీ నాయకులు శ్రీనివాసులరెడ్డి, మనోహర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, శివ, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'గడప గడప'ను విజయవంతం చేయండి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - చాగలమర్రి : త్వరలో చాగలమర్రి పట్టణంలో ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి చేపట్టనున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ను విజయవంతం చేయాలని ఎంపీడీఓ మహబూబ్ దౌలా కోరారు. మంగళవారం చాగలమర్రిలోని 3వ సచివాలయంలో సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల పరిధిలో ఏవైన సమస్యలు ఉంటే వాటిని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి నాగేంద్రయ్య, పిఆర్ ఏఈ కొండారెడ్డి, ఈఓ సుదర్శనరావు ,సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకంతో సుస్థిర ఆదాయం

- జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరంలోని బెస్త కాలనీలో పండ్ల తోటల పెంపకంపై రైతులకు అవగాహన కార్యక్రమం ఏపీవో ప్రతాప్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ రామచంద్ర రెడ్డి హాజరై 16 రకాల పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. పండ్ల తోటలు సుస్థిర ఆస్తులకు పునాదులన్నారు. భూమి బంగారం కంటే విలువైనది, భూగర్భ జిల్లాలు ఇంకిపోయి, మాగాని ప్రాంతాలు ప్రాంతాలు బీడు భూములుగా మారిపోయే తరుణంలో కష్ట నష్టాలకు ఓర్చుకుని వ్యవసాయం పరమావధిగా పెట్టుకున్న రైతన్నకు ఉపాధి పథకంలో 100 శాతం సబ్సిడీతో పండ్ల తోటల పెంపకంతో సుస్థిర ఆదాయం ఆదాయాన్ని కల్పించడానికి ప్రభుత్వం నిర్ణయంతో ఉందన్నారు. అనంతరం ఆయన కొండమాయపల్లి సమీపంలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఉద్యానవన సూపర్వైజర్ రషీద్ భాష, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి మహమ్మద్ రఫీ, ఈసీసుబ్బన్న వ్యవసాయ సిబ్బంది, వాలంటీర్లు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్

బాలలతో పని చేయిస్తే చర్యలు

- సీనియర్ సివిల్ జడ్జి ఎస్.తంగమని

ప్రజాశక్తి-డోన్

దుకాణాల్లో బాలలతో పని చేయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీనియర్ సివిల్ జడ్జి ఎస్.తంగమని హెచ్చరించారు. మంగళవారం డోన్ పట్టణంలో బాల కార్మికుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఒ ఎస్.షంషాద్ బేగం ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ కోర్టు నుండి రైల్వే స్టేషన్, పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి ఎస్.తంగమని, జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ హనీషాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ తల్లిదండ్రులు పని పిల్లలను చేసి వారి జీవితం అధోగతి పాలు చేయకూడదన్నారు. పిల్లలు పాఠశాలలో ఉండాలని, పెద్దలు పనిలో ఉండాలన్నారు. ర్యాలీలో జడ్జీలు, బార్ అసోసియేషన్ సభ్యులు, పట్టణ పోలీసులు, రైల్వే పోలీసులు, ఐసిడిఎస్ సిడిపిఒ, సూపర్వైజర్స్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి

ఘనంగా కమలాపురం సర్పంచి పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణంలోని శుభం విల్లాస్ హోమ్స్ మేనేజింగ్ పార్టనర్, కమలాపురం సర్పంచి అర్జున్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఆయన అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో బాలింతలకు బ్రెడ్లు, పాలు, పండ్లు సర్పంచి అర్జున్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకల సందర్భంగా అభిమానులు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సమాజంలో పలు సేవా కార్యక్రమాలతో ఎప్పుడు ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శుభం విల్లాస్ హెూమ్స్ మేనేజింగ్ పార్టనర్ కొంగటి ప్రశాంత్, చంద్రశేఖర్, అర్జున్ రెడ్డి యూత్ సభ్యులు సూర్యప్రకాష్ రెడ్డి, సురేష్, నరసింహ, సోమశేఖర్ రెడ్డి, కడిమెట్ల సురేష్, సెంట్రింగ్ మురళి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


బాలింతలకు బ్రెడ్ పంపిణీ చేస్తున్న సర్పంచి


అన్నదానం నిర్వహిస్తున్న సర్పంచి అర్జున్ రెడ్డి


వాలంటీర్లను సన్మానిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

వాలంటీర్లే నిజమైన సారథులు

- ఎంపీ, ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : ప్రజలకు సేవలందించేందుకు నిజమైన సారథులు, వారధులు వాలంటీర్లు అని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డిలు ప్రశంసించారు. ఉత్తమ సేవలను అందించిన వాలంటీర్లను గుర్తించి సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాలను అందించే ప్రధానోత్సవాన్ని మంగళవారం నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్‌లో నంద్యాల మండలం, గోస్పాడు మండలాలకు చెందిన వాలంటీర్లకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్రెడ్డి, రాష్ట్ర మార్కెఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, నంద్యాల, గోస్పాడు ఎంపీపీలు ప్రభాకర్, సైమన్లు హాజరై వాలంటీర్లకు పురస్కారాలను అందజేసి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడారు.ార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్లు సిద్ధశివరాం, విజయశేఖరరెడ్డి, నంద్యాల, గోస్పాడు ఎంపీడీఓలు భాస్కర్, సుగుణశ్రీ, పోలూరు సొసైటీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికీ విద్యా కానుక

ప్రజాశక్తి - అవుకు : మండలంలోని ప్రతి ఒక్క విద్యార్థికి విద్యా కానుక కిట్లను అందేలా చర్యలు తీసుకోవాలని డోన్ డిఇఒ సుధాకర్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం అవుకు పట్టణంలోని మండల రిసోర్స్ భవనంలో జగనన్న విద్యా కానుక కిట్లను ఆయన పరిశీలించారు. అనంతరం కిట్లను ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు అందజేశారు. అనంతరం ఆయన అవుకు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలను తనిఖీ చేశారు. అనంతరం మండలంలోని ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లతో సమావేశాన్ని నిర్వహించి 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి నోట్ పుస్తకాలు కావలసినవారు ఆన్‌లైన్‌లో పేమెంట్ చెల్లించి నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఇఒ శ్రీధర్ రావు, రిసోర్సెస్ సిబ్బంది పాల్గొన్నారు.

యువగళంతో వైసిపికి తగ్గిన బలం : టిడిపి

ప్రజాశక్తి - పాణ్యం : నారా లోకేష్ చేపట్టిన యువగళం యాత్రతో వైసిపికి బలం తగ్గిందని, ఆ పార్టీ నాయకులకు ఓటమి భయం మొదలైందని టిడిపి జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సుగాలీ మెట్టలో మారెమ్మ తల్లిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం చంద్ర నాయక్ నివాసంలో విలేఖరులతో మాట్లాడారు. టిడిపి మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజల్లో ఆదరణ పొందిందని, వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందని అన్నారు. రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకోవడమే కానీ గోరుకల్లు జలాశయ భద్రతను విస్మరించిందని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు లాయర్ బాబు, రమణ మూర్తి, రంగ రమేష్, ఇప్ప సుధాకర్, ఖాదర్ బాషా, తిరుపాల్ నాయక్, అమర సింహ రెడ్డి, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

గోరుకల్లు కట్టకు మరమ్మతులు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పాణ్యం : గోరుకల్లు రిజర్వాయర్ కట్టకకు యుద్ధ ప్రాతిపదికను మరమ్మతులు చేపట్టాలని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఇరిగేషన్ అధికారులను కోరారు. మంగళవారం గోరుకల్లు రిజర్వాయర్ కట్టను ఎమ్మెల్యే పరిశీలించారు. తక్షణమేకట్ట మరమత్తులు చేయాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. కుంగిన కట్టవల్ల ప్రమాదం లేదని, తక్షణమే మరమ్మతుల కోసం 40 లక్షల రూపాయలు మంజూరయినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నాయకులు సద్దల సూర్య నారాయణ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు చరిత్ర తెలుసుకోవాలి

ప్రజాశక్తి - పగిడ్యాల : విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి భారతదేశ చరిత్ర, శాస్త్రవేత్తలు, సంఘ సంస్కర్తల గురించి తెలుసుకోవాలని గ్రంథాలయ అధికారిని కే మద్దమ్మ సూచించారు. మంగళవారం పగిడ్యాల గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. స్వతంత్ర సమరయోధులు, సంఘ సంస్కర్తల పుస్తకాలను చదవాలన్నారు. అనంతరం విద్యార్థులతో వివిధ ఆటలు ఆడించారు.

జగనన్న విద్యా కానుక పంపిణీ

ప్రజాశక్తి - పగిడ్యాల : మండలంలో జగనన్న విద్యా కానుకను మూడోరోజు పంపిణీ చేసినట్లు మండల విద్యాధికారి పి సుభాన్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని ఆయా పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, బెల్టులు, డిక్షనరీలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలి

ప్రజాశక్తి - బేతంచెర్ల : దోమకాటు పెను ప్రమాదం కావున ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి దోమల నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని బేతంచెర్ల మండల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ భార్గవి, ఆర్‌ఎస్ రంగాపురం వైద్యురాలు శాంతి, ప్రియాంక రెడ్డిలు తెలిపారు. జాతీయ మలేరియా నివారణ మాసోత్సవం సందర్భంగా బేతంచర్ల పట్టణ, ఆర్‌ఎస్ రంగాపురంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాంతి, ఎంపిహెచ్ఒ అబ్దుల్ గఫార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ జ్యోతి, పిహెచ్‌ఎన్ స్వర్ణమంజరి, హెల్త్ డిక్టేటర్ హసన్ బేగ్, సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, శారద, హెల్త్ అసిస్టెంట్ రామాంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఒడిస్సా మృతులకు కొవ్వొత్తులతో నివాళి

ప్రజాశక్తి - బనగానపల్లె : ఒడిస్సాలో రైలు ప్రమాదంలో మృతి చెందిన వారికి ఫ్రెండ్ బ్లడ్ గ్రూప్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు సర్కిల్ నుండి పెట్రోల్ బంక్ కూడలి వరకు కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలి,నగేష్, మల్లారెడ్డి, రామక్రిష్ణ, రఫీ, మోయిన్, ముజీబ్, గడ్డం ఇద్రుస్, ఖదీర్, హుసేన్ బాషా, అత్తార్ ఆరిఫ్, జావీద్, శ్రీకాంత్, ఐఎంఎం కటిక కరీముల్లా పాల్గొన్నారు.

ముగిసిన ఉచిత సంగీత శిక్షణ తరగతులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : శిల్పా సేవాసమితి ఆధ్వర్యంలో మే 5నుండి నెలరోజుల పాటు చేపట్టిన ఉచిత సంగీత శిక్షణా తరగతులు మంగళవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి హాజరై సంగీతంలో శిక్షణ పొందిన చిన్నారులను ప్రతిభను ప్రశంసించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంగీత అభ్యసన ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత, మేధాశక్తి అభివద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను నేటి తరం చిన్నారుల్లో పెంపొందించేందుకు ఇలాంటి శిక్షణ తరగుతులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. శిక్షకురాలు కళ్యాణి మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులలో చిన్నారులు సంగీత సాధన చేసి అన్నమాచార్య కీర్తనలు, త్యాగరాజస్వామి కృతులను నేర్చుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీత తదితరులు పాల్గొన్నారు.